ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

21.6.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 23 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




## బలమైన అభివృద్ధి దిశగా
# బీహార్ పయనం

### ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం



- 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం
- 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా
- పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి
- బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**పాట్నా:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే

మిగతా 2 లో

### ఒడిశాలో నవశకం
## ప్రారంభం అయ్యింది

- ఏడాది పాలనలో
- ఎంతో మార్పు కనిపిస్తోంది
- రూ.18,600 కోట్ల విలువైన
- 105 ప్రాజెక్టులకు ప్రారంభం
- జగన్నాథుడి కోసం ట్రంప్
- ఆహ్వానాన్ని తిరస్కరించా
- ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ

## బనకచర్లపై ఏపీ సీఎంతో
# చర్చలకు సిద్ధం

### జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం





03

- 'ఏపీతో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
- ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్ రెడ్డి

బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు.



# యోగాతో యోగ్యత

### ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
### కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



**హైదరాబాద్:** యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది

మిగతా 2 లో



04

### ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

- వారిని ఉన్నత
- విద్యకు దూరం చేసే కుట్ర
- ఇంగ్లీష్ ఒక వారధి
- లాంటి భాష మాత్రమే
- అమిత్ షా వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్

## పోలవరంతో భద్రాచలం మునక

### రాముడు తెలంగాణలో.. భూములు ఎపిలో

02

- ఎపిలో కలిపిన
- ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్
- సమావేశంలో కవిత డిమాండ్





## అంధ విద్యార్థుల గీతాలాపన

### భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము

**డెహ్రాడూన్ :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన

మిగతా 2 లో



02

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

- ఇంకా విడుదల కాని రూ.
- 1,161 కోట్ల బోనస్ మొత్తం
- సిద్దిపేట ఎమ్మెల్యే
- హరీశ్ రావు విమర్శలు

# కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

- నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా
- టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు
- నామినేషన్‌ దాఖలు చేసిన బీసీలు... నామముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్
- భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా
- మీడియాతో మంత్రి కొండా సురేఖ విమర్శలు



03



## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల

బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది.



02

## కాళేశ్వరం దండగ ప్రాజెక్ట్

- దానిపై మరినిధులు
- వృథా చేయడం తగదు
- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని
- కీలక వ్యాఖ్యలు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...





# సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

## ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్,జూన్ 20 :** సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷–డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్దాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం

అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరం దండగమారి ప్రాజెక్ట్

## దానిపై మరిన్నినిధులు వృధా చేయడం తగదు

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్20 :** కాళేశ్వరం ప్రాజెక్టు దండగమారి ప్రాజెక్ట్ అని, దానిపై అనవసరంగా నిధులు వృధా చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిందని, ఇంకా నష్టాలను ప్రజలపై రుద్దవద్దన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి. పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలన్నారు. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. ఉన్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలన్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

మొదటి పేజీ తరువాయి



యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం




మొదటి పేజీ తరువాయి

ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి–పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన–అర్బన్ కింద 6,600 మంది లబ్దిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై–యూ లబ్దిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

## ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది

## రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం

## జగన్నాధుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా

## ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ

**భువనేశ్వర్,జూన్ 20 :** ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# అంధ విద్యార్థుల గీతాలాపన

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.

పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి

తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

## వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

## ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే

## అమిత్ షా వ్ఆయఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జూన్20 :** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుంటారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు. సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

# బనకచర్లపై ఏపీ సీఎంతో చర్చలకు సిద్ధం

**జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం**

**'ఏపీతో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం**

**ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు**

**23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం**

**బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు**

**ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు**

**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,జూన్ 20:** బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల–గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్‌ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్‌ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్‌ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి–పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016–2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్ధాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

# కడియం శ్రీహరిది నల్లికుట్ల వ్యవహారం

**నా మంత్రి పదవి పోతుందని ప్రచారం చేస్తాడా**

**టిడిపిలో సాగించుకున్నట్లు ఇక్కడ సాగదు**

**నాముందు కూర్చోవాలంటేనే నామోషీ ఫీల్**

**22న జరగాల్సిన భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా**

**మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కొండా సురేఖ విమర్శలు**



**వరంగల్,జూన్ 20 :** నా మంత్రి పదవి పోతుందంటూ కడియం శ్రీహరి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. తన ముందు కూర్చోవడానికి కడియం నామోషీగా ఫీలవుతున్నారని అన్నారు. మీడియాతో ఆమె ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు. కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపారు. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడని చెప్పుకొచ్చారు. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపారు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగారు. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడింది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు.. అక్కడ ఏళ్లుగా పని చేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం.. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించించారు. అయితే ఈనెల 22న జరగాల్సిన భద్రకాళీ అమ్మవారి బోనాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించాం. కొందరి అభ్యంతరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. అసాంఘిక శక్తులతో గొడవలు సృష్టిస్తారనే అనుమానం ఉంది. మాంసాహారంతో బోనాలు చేస్తారని కొందరు తప్పుడు సంకేతాలు తీసుకెళ్లారు. భద్రకాళీ బోనాల నిర్వహణపై సంప్రదింపుల తర్వాత కార్యచరణ ప్రకటిస్తాం. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళీ అమ్మవారికి బోనం సమర్పిస్తాం.

గోదావరి పుష్కరాల విషయంలో కేంద్రం తెలుగు రాష్ట్రాలను సమంగా చూడాలి. తెలంగాణపై వివక్ష చూపొద్దు. గోదావరి పుష్కరాలకు రూ. 200 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశాం. భద్రాచల రాముడి పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుంది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి.. పుష్కరాల కోసం నిధులు ఇప్పించాలి'అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# పోలవరంతో భద్రాచలం మునక

**రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో**

**ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి**

**తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్**



**హైదరాబాద్,జూన్20 :** పోలవరం నిర్మాణంతో భద్రాచంల పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

**కొండా మురళి వ్యాఖ్యలపై**

# నివేదిక కోరాం

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,జూన్ 20:** మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

# ఐదు రోజుల్లో 7,310.59 కోట్లు విడుదల

**ఏడెకరాల వరకు న్న వారికి నిధులు జమ**

**హైదరాబాద్,జూన్ 20 :** రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.

# కెసిఆర్ హయాంలో మరో అక్రమం

**సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు**

**ప్రత్యేకంగా 917 జీవో విడుదల**



**హైదరాబాద్,జూన్ 20 :** బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015–16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వృథా కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...





# ఆరోగ్య ప్రదాయిని యోగా!

నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్చతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

# పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి

## పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం
## ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం



**న్యూఢిల్లీ:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశుమందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పుడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

# విశాఖ తీరంలో యోగోత్సవం

## నేడు ప్రధాని మోడీ సమక్షంలో అంతర్జాతీయ యోగా
## 6 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు
## సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు

**విశాఖపట్టణం:** ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. ప్రధాని మోడీ ఈ వేడుకలకు హాజరు కానుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేశారు. అందుకే అంతర్జాతీయ యోగా సందర్భంగా ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం విశాఖ సాగర తీరం మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేశారు. అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా దేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ యోగా డేకు భారీగా ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని అంటున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లను చేశారు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు.

విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు.

# యోగాతో...ఆరోగ్యమే మహా భాగ్యం

ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో సుఖం, సంతోషం, సమృద్ధి సాధ్యం. దీనికి ఆర్థిక ఆరోగ్యమూ ఎంతో ముఖ్యం. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రపంచమంతా ఏటా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. యోగాలో ఒక ఆసనాన్ని సాధన చేయాలంటే ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ అవసరం. ఒక్క రోజు సాధనతో పరిపూర్ణత రాదు. ఇది నిరంతర అభ్యాసం. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంలో గణనీయమైన ఆరోగ్యాన్ని సృష్టించవచ్చు. యోగా సాధనలో మనసు, శరీరం సమతుల్యంగా ఉండాలి. అప్పుడే ఆరోగ్యం సాధ్యం.యోగాలో ఒక ఆసనాన్ని పరిపూర్ణంగా చేయాలంటే ఓపిక అవసరం. ఒక్క రోజులోనే శరీరం ఆ ఆసనానికి అనువుగా మారదు. మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు యోగా, ధ్యానం ఎంతో తోడ్పడతాయి. కష్టమైన ఆసనాల్ని వేసినప్పుడు వచ్చిన సంతృప్తి, మనల్ని ధైర్యవంతులుగా మారుస్తుంది. అదే విధంగా మన మీద మనకు విశ్వాసం అవసరం. యోగా ఒత్తిడిని తగ్గించడంలో సాయం చేస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వంటివి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆర్థిక జీవితంలోనూ ఒత్తిడిని ఎదుర్కోవడం కీలకం. ఈ సమయంలో ప్రశాంతంగా ఆసనాలు వేయడం అవసరం.



# మన నేరెళ్లను మనమే మరిచామా?

## మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్
## ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు

**వరంగల్, జూన్ 20 :** మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభావుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. స్మరించుకోలేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందించారు. మిమిక్రీ ఉన్ననాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో

వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగయ్య స్వరాన్ని అనుకరించడం ద్వారా తన కళా ప్రస్థానానికి



బాటలు వేసుకున్నది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదాక్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2001లో పద్మశ్రీ పురస్కారాన్ని అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. వివిధ రాష్టాల్లో ఆయన లెక్కలేనన్ని పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. తిరుపతిలో అభిమానుల నుంచి గజారోహణ సత్కారం అందుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
5
శనివారం
21 జూన్ 2025

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరో వర్ధంతి



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 20 :** కాగజ్ నగర్ పద్మశాలి భవనంలో స్వర్గీయ శ్రీ గుల్లపల్లి బుచ్చిలింగం. ఆరవ వర్ధంతి సందర్భంగా బుచ్చిలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన పద్మశాలి సంఘం నాయకులు ఈరోజు కాగజ్ నగర్ పద్మశాలి భవన్ లో భవన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ముద్దు బిడ్డ, మాజీ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, కాగజ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ గుల్లపల్లి బుచ్చిలింగం 6వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బుచ్చిలింగం గారు క్రమశిక్షణతో నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడిన మహా వ్యక్తి అని ఆయన చిన్న వయసులోనే కాగజ్నగర్ మున్సిపల్ చైర్మన్ గా పదవి చేపట్టి కాగజ్నగర్ అభివృద్ధి కి కృషి చేశారని. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ అభిమానిగా మొదలుకొని కార్యకర్త నుండి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా , రాష్ట్ర కార్యక్రమాల కమిటీ చైర్మన్గా పార్టీకి అంకిత భావంతో పార్టీ బలోపేతం కోసం తను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు గడదాసు నారాయణ, బూర సమ్మయ్య, ఉపాధ్యక్షులు వంగారి రవికుమార్, పొట్ల బత్తిని సదానందం, పడాల రాజయ్య, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు దాసరి నారాయణ. సంఘ మార్గదర్శకులు మరియు భవన కమిటీ సభ్యులు సిందం చంద్రయ్య, గుల్లపెల్లి నాగేశ్వరరావు, రాపెల్లి సదానందం, గడదాసు మల్లయ్య, వోడ్నాల వెంకన్న, కొంగ సత్యనారాయణ, గుల్లపెల్లి ఆనంద్, సింధం శ్రీనివాస్ మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

# కోరుట్ల ఎస్ఐ'తోపాటు మరో 7గురుకి స్థానచలనం

## 'ఆ-అమీన్ సాబ్'కి రాంరాం.!

## 'నేటి సాక్షి' ఎఫెక్ట్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 'నేటి సాక్షి' దినపత్రికలో.. ఈనెల 18.న బుధవారం సంచికలో 'ఆ-అమీన్ సాబ్ అంతే! అదో టైపు'.!! అన్న శీర్షికన ప్రచురితమైంది.ఈ వార్త స్థానికంగా వైరలైంది.అదే విధంగా 'డిపార్ట్మెంట్'లోనూ చర్చానీయాంశమైనట్లు సమాచారం. జనాల భద్రత గురించి గానీ.. అసాంఘిక కార్యకలాపాలు..అరాచక శక్తులపై కమాండింగ్.. సోషల్ రెస్పాన్సిబిలిటీ.. లేకపోవడంతోపాటు.. 'పౌరబంధాలు.. సమాచార సంబంధాలను కూడా నామమాత్రంగా కలిగివుండడం అతని 'సమర్థత'ను సమాజానికి 'నేటిసాక్షి' ద్వారా స్పష్టతనిచ్చినట్లైంది. దీంతో 'పోలీస్ ఉన్నతాధికారులు' కూడా ఈ విషయంపై సదరు 'అమీన్ సాబ్'పై 'కన్నెర్ర' చేసినట్టు సమాచారం.'డిపార్ట్మెంట్' సైతం ఆయన కదలికలు.. పనితీరుపై 'ఆరా'తీసి ఓ నివేదిక తయారు చేసినట్టు తెలిసింది.ఈక్రమంలో 'ఎస్ఐ. శ్రీకాంత్'ను ఎస్ఐ విధుల నుంచి తప్పించి ఇప్పటికిప్పుడు జిల్లాలో గానీ.. ఇతర జిల్లాలో గల పోలీసు స్టేషన్ లకు ఎస్ఐగా బదిలీ చేయకుండా 'డిఎస్బి'కి పంపిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

### మొత్తం 8 మందికి స్థానచలనం




జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో ఎస్ఐలను బదిలీ చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 8.మంది సబ్ ఇన్స్పెక్టర్ల (సివిల్) బదిలీలు చేపట్టినట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. జోన్-2 బాసర డీఐజీ ఆదేశాల మేరకు ఈ బదిలీలు అమలులోకి వచ్చాయి. ఈ మేరకు మొత్తం ఎనిమిది మంది ఎస్ఐల బదిలీలు జరిగాయి. వీరిలో జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్లకు చెందినవారు ఉన్నారు.

### బదిలీ అయిన వారు వీరే.!

పి. గీతా : జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి సారంగాపూర్ పోలీసు స్టేషన్ కి.పి. ఉదయ్ కుమార్ : ధర్మపురి పోలీసు స్టేషన్ నుంచి వెల్గటూర్ పోలీసు స్టేషన్ కి. ఎస్. శ్రీకాంత్ : కోరుట్ల పోలీసు స్టేషన్ నుంచి డిఎస్బి-జగిత్యాల కి.పి. దత్తాత్రి : సారంగాపూర్ పోలీసు స్టేషన్ నుంచి డిసిఆర్బి-జగిత్యాల కి. సతీష్ : గొల్లపల్లి పోలీసు స్టేషన్ నుంచి డిఎస్బి-జగిత్యాల కి. ఆర్. ఉమాశంకర్ : వెల్గటూర్ పోలీసు స్టేషన్ నుంచి వేకెన్సీ రిజర్వ్-జగిత్యాల కి. ఎం. చిరంజీవి : నిజామాబాద్ కమిషనరేట్ నందిపేట పోలీసు స్టేషన్ నుంచి కోరుట్ల పోలీసు స్టేషన్ కి. ఎం. కృష్ణసాగర్ రెడ్డి : నిర్మల్ జిల్లా కడం పోలీసు స్టేషన్ నుంచి గొల్లపల్లి పోలీసు స్టేషన్ కి.. బదిలీ చేస్తూ డీఐజీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మినీ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడపల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వేములవాడ లో ఆగిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్ల లో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తైందన్నారు.ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.

**శివ సేన రెడ్డి మాట్లాడుతూ....**

తన స్పోర్ట్స్ చైర్మన్గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాల నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారు. ఆయన కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గం లో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయి.గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదు. వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయనున్నట్లు తెలిపారు.

# పబ్లిక్ టాయిలెట్లు మాత్రమే ఉపయోగించండి

## ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరిచిన పారిశుద్ధ కార్మికులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యెకీన్పూర్ దగ్గర గల టాయిలెట్ ను మున్సిపల్ కార్మికులు స్వయంగా శుభ్రపరచారు.ఇందులో భాగంగా ఈరోజు మున్సిపాలిటీలో విధులు నిర్వహించే ఆటో డ్రైవర్లు తమ రోజూ వారి విధులు ముగిసిన తరువాత 100 రోజుల క్యాంపెయిన్ లో పాల్గొన్నారు.కోరుట్ల పట్టణంలోని ఏకీన్పూర్ బస్టాండ్ వద్దన్న పబ్లిక్ టాయిలెట్ వద్దకు వెళ్లి దానిని స్వయంగా శుభ్ర పరచారు. అనంతరం 'బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధించాలి.. పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలి' అని నినాదాలు చేశారు.అంతే కాకుండా ఈ క్యాంపెనియన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.5.లక్షల సొంత నిధులతో శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

## నాగులపేట మాజీ సర్పంచ్ పై ప్రశంసలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో నాగులపేట మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి దయార్ద్ర హృదయానికి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.తన స్వంత నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మించబోయే ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు..టాయిలెట్స్ నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం శుంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించగా.. విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.


# పాడి రైతులకు ప్రొత్సాహకం అందించాలి



**నేటిసాక్షి, రాయికల్:** ప్రభుత్వం పాడి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టి ప్రొత్సాహకాలు అందించాలని రైతు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి కోరారు. రాయికల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ పాడి రైతులకు లీటర్ పాలకు రూ.4 ప్రొత్సహకం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని వివరించారు.ఇలాంటి ప్రొత్సాహకాలను గత ప్రభుత్వం ఇస్తామని చెప్పి మాట తప్పిందని గుర్తు చేసారు. పశువుల దాణా విపరీతంగా పెరిగిందని ఇలాంటి ఖర్చులను తట్టుకొని యువత డేయిరీ ఫాంలను నిర్వహిస్తున్నారని రైతులను ప్రొత్సాహించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.త్వరగా ఇన్సెంటీవ్ విడుదల చేసి పాడి రైతులను ఆదుకోవాలని కోరారు.

# యువత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు చదువుకున్న యువతి యువకులకు ఉపాధి కల్పించడమే కూటమీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గంగాధర నెల్లూరు మండలం జడ్పీ హైస్కూల్ ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు ఈ జాబ్ మేళాకు సుమారు 20 కంపెనీలకు సంబంధించిన వారు ఇంటర్వ్యూ నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్లను ఎమ్మెల్యే థామస్ అందించారు ఇంటర్వ్యూలో కొంతమంది అపాయింట్మెంట్ కాకపోతే వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అపాయింట్మెంట్ ఇచ్చే బాధ్యత కూడా కంపెనీ వారు తీసుకుంటారని తెలిపారు అలాగే మన గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో నుంచి చదువుకున్న యువతి యువకులు 500 మంది ఇంటర్వ్యూలో పాల్గొన్నారు

# మోటర్లు కాలిపోతున్న పట్టించుకోవడం లేదు



**నేటి సాక్షి, గన్నేరవరం, (బుర్ర అంజయ్య గౌడ్)** :గన్నేరువరం మండలంలోని కూనవానిపల్లిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, పోల్ విరిగిపోయి విద్యుత్ తీగలు ఒకదానిపై ఒకటి పడి మోటర్లు కాలిపోతున్నాయని శుక్రవారం ట్రాన్స్ఫార్మర్ వద్ద స్థానిక రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ పోల్స్ విరిగి 11 కెవి వైర్లు ఒకదానిపై ఒకటి పడి మోటార్లు కాలిపోతున్నాయని, నారు పోసే టైములో నారుమడులు ఎండిపోతు న్నాయని మండల ఏఈ అధికారులకు చెప్పిన స్పందించడం లేదని వాపోయారు. తక్షణమే ట్రాన్స్ఫార్మర్ వద్ద విరిగిన విద్యుత్ స్తంభాన్ని మార్పిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిని బాలయ్య, కున యాదగిరి, కూన చంద్రశేఖర్, విజేందర్, లచ్చయ్య రాజు , తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రతి గ్రామం పేదవారికి ఇళ్లు వచ్చేలా కృషి**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిచిన మంత్రి వివేక్**



**సిద్దిపేట,జూన్20 :** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని మంత్రి వివేక్ తెలిపారు. మ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ.

23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ÷ళిదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్దిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

**దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్**

దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని మంత్రి వివేక్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వివేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలందరూ ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతులందరికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందిస్తున్నామని, సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే సదుద్దేశంతో రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు అన్ని స్కీములు అమలు చేస్తామన్నారు. త్వరలోనే రాజీవ్ యువ వికాసం పథకం కూడా ప్రారంభమవుతోందని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలు, అధికారులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట



**హైదరాబాద్,జూన్ 20 :** రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కొనసాగింపు

**23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ**

**హైదరాబాద్,జూన్ 20 :** సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

**సుదీర్ఘంగా విచారించిన అధికారులు**



**హైదరాబాద్, జూన్ 20 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్ అధికారులు .. శుక్రవారం నిందితులు.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించినట్టు సమాచారం. విచారణలో ప్రభాకర్‌రావు సిట్‌కు పూర్తిగా సహకరించలేదని సమాచారం. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్టు తెలుస్తోంది. దర్యాప్తునకు ప్రభాకర్‌రావు సహకరించడం లేదని సిట్ అధికారులు కోర్టుకు తెలిపే అవకాశముంది.

## నగరంలోని పారామౌంట్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్

**వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసిన విదేశీయులు**

**18మంది అక్రమంగా ఉంటున్నట్లు గుర్తించిన పోలీసులు**

**వారిని డిపోర్ట్ చేస్తామని ప్రకటించిన సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ**

**హైదరాబాద్,జూన్20 :** హైదరాబాద్ నగరంలోని పారామౌంట్ కాలనీలో శుక్రవారం తెల్లవారు జామున పెద్దఎత్తున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్రమ చట్టవ్యతిరేక కార్యకలాపాలు, విదేశీయుల అక్రమ నివాసాలపై ఆధారంగా పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. సుమారు 150 మంది పోలీసులు తెల్లవారుజాము 3 గంటల సమయంలో ఈ కాలనీని చుట్టుముట్టి సోదాలు ప్రారంభించారు. లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, హెచ్‌ఎన్‌యూ, ఏఆర్ విభాగాలకు చెందిన పోలీసులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సెర్చ్‌లో నైజీరియా, ఇథియోపియా, కెన్యా, సోమాలియా దేశాలకు చెందిన వలసదారులు పెద్దఎత్తున ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలామంది భారతదేశం వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నివసిస్తూ ఇల్లీగల్ కార్యకలాపాల్లో భాగం అవుతున్నట్లు పోలీసుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల్లో మొత్తం 18 మంది విదేశీయులు వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా జీవిస్తున్నట్లు గుర్తించారు. వారిని గుర్తించిన పోలీసులు త్వరలోనే డిపోర్ట్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సోదాల సందర్భంగా డాక్యుమెంట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50కి పైగా బైకులు, 5 కార్లను పోలీసులు సీజ్ చేశారు. అంతేకాక, గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్న బెల్ట్ షాపులు, హుక్కా సెంటర్లను గుర్తించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లు, గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ, 'పారామౌంట్ కాలనీలో కార్డన్ సెర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించాం. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండిపోయిన విదేశీయులను గుర్తించాం. వారి వివరాలు సేకరించి, త్వరలోనే డిపోర్ట్ చేయనున్నాం. మాదకద్రవ్యాల విషయంలో మేము చాలా సీరియస్‌గా ఉన్నాం. ఈ సెర్చ్‌లో డ్రగ్స్ లభించలేదు. కానీ భవిష్యత్‌లో ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు.

## కెసిఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

**నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్**

**జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు**

**భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్**



**హైదరాబాద్,జూన్20 :** బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం: నాయిని

**వరంగల్,జూన్ 20 :** సీనియర్ నేతగా ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం అని ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి తెలిపారు. కొండా మురళి వ్యాఖ్యలపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తాం అని అన్నారు. ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా ఈ విషయంపై అధిష్టానం ఆలోచన చేయాలని చెప్పారు. ఎవరైనా సరే పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దు అని హెచ్చరించారు. లోకల్ బాడీ ఎన్నికల సమయంలో ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. మీ పాపాలు కులాన్ని అడ్డుపెట్టుకుంటే పోతాయా? అని నాయని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోపై వివాదం

**ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ గందరగోళం**

**సిద్దిపేట,జూన్ 20 :** దుబ్బాకలో ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ గందరగోళంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఫొటో చిన్నదిగా ఉండటంతో ఎమ్మెల్యేతోపాటు భారాస కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో భారాస కార్యకర్తలకు పోటీగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారులు, పోలీసులు సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు తగ్గకపోవడంతో కార్యక్రమం రసాభాసగా మారింది. అదే సమయంలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అక్కడి చేరుకున్నారు. పరిస్థితి చూసి జిల్లా పాలనాధికారి హైమావతి.. పోలీసులు, అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభా వేదికపైకి వచ్చిన ఎమ్మెల్యే.. ప్రోటోకాల్ లేని వ్యక్తులు దిగాలని సూచించడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో మరోసారి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణ నెలకొంది. దీంతో హడావిడిగా మంత్రి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేసి వెళ్లిపోయారు. మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతున్నప్పుడు కాంగ్రెస్, భారాస నాయకులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.

## వరంగల్ కోర్టుకు బాబు బెదరింపు

**ముమ్మర తనిఖీలు చేపట్టిన పోలీసులు**

**హనుమకొండ,జూన్ 20 :** వరంగల్ కోర్ట్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. డయల్100 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో పెట్టిన ఆరు డిటోనేటర్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సకాలంలో పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్ట్ పరిసరా ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఆధీనంలోకి తీసుకుని జల్లెడ పట్టారు. ఈ క్రమంలోనే కోర్టు ఆవరణలో భద్రపరిచిన 6 డిటోనేటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డిటోనేటర్లను ఆత్మకూరుకు చెందిన ఓ కేసు విషయంలో గతంలో స్వాధీనం చేసుకున్నవిగా గుర్తించారు. డిటోనేటర్లకు సంబంధించిన కేసు ఎప్పుడు కొట్టివేసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజా బాంబ్ బెదిరింపు కాల్‌కు ఈ డిటోనేటర్లకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులు, కోర్టు సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. బెదిరింపు కాల్ చేసిన అజ్ఞాత వ్యక్తి కోసం గాలిస్తున్నారు. బాంబ్ బెదిరింపు కాల్‌తో జిల్లా కోర్టుకు వచ్చిన వారు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా కోర్టు వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI | వాస్తవాల వార్తలుగా..
శనివారం 21 జూన్ 2025 హైదరాబాద్


# తొలి రోజు భారత్ ప్రభంజనం

## జైస్వాల్, గిల్ శతక గర్జన




ఇంగ్లండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లోని తొలి మ్యాచ్‌లో భారత్ ఘనంగా ఆరంభించింది. మొదటి రోజు ఆట ముగిసేసరికి భారత జట్టు 85 ఓవర్లలో 359/3 స్కోర్‌తో నిలిచింది. ఇది ఇంగ్లండ్‌లో భారత్ సాధించిన అత్యధిక డే 1 స్కోరుగా నిలిచింది. 2022లో ఎడ్జ్‌బాస్టన్‌లో నమోదైన 338/7 రికార్డును ఈ మ్యాచ్‌లో అధిగమించింది.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ నిర్ణయం తప్పిదమైందని భారత బ్యాటర్లు నిరూపించారు. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (42), యశస్వి జైస్వాల్ అద్భుతంగా ఆరంభించి తొలి వికెట్‌కు 91 పరుగులు జోడించారు. అయితే లంచ్‌కు ముందు బ్రైడన్ కార్స్ రాహుల్‌ను ఔట్ చేసి జైస్వాల్ %-% రాహుత్ పార్ట్ నర్ షిప్ బ్రేక్ చేశాడు. అదే సెషన్‌లో బేన్ స్టోక్స్ బౌలింగ్ లో సాయి సుదర్శన్‌ను డకౌట్ గా వెనుదిరిగాడు.

అయితే, ఓపెనర్ జైస్వాల్ – కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ జోడీ ఇంగ్లీష్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని 3వ వికెట్‌కు 129 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఈ క్రమంలోనే జైస్వాల్ 158 బంతుల్లో 101 పరుగులు చేసి సెంచరీ నమోదు చేశాడు.

జైస్వాల్ ఔట్ తర్వాత, గిల్ తో పాటు రిషబ్ పంత్ కూడా జత కలిశారు. వీరిద్దరూ దూకుడుగా ఆడి 138 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

ఈ క్రమంలో గిల్ తన టెస్ట్ కెరీర్‌లో 2000 పరుగుల మైలురాయిని చేరుకోగా, పంత్ 3000 టెస్ట్ పరుగులు పూర్తి చేశాడు. దీంతో పంత్, ఎంఎస్ ధోని తర్వాత 3000ం పరుగులు చేసిన రెండవ భారత వికెట్ కీపర్ కూడా అయ్యాడు.

**సెషన్ వారీగా ఆట వివరాలు:**

ఉదయం సెషన్: 25.4 ఓవర్లు – 92 పరుగులు –2 వికెట్లు

మధ్యాహ్న సెషన్: 25.2 ఓవర్లు – 123 పరుగులు – వికెట్లు లేవు

సాయంత్రం సెషన్: 34 ఓవర్లు – 144 పరుగులు – 1 వికెట్

# పంత్.. జట్టుకు నీ అవసరం ఉంది

## నువ్వు చాలా నైపుణ్యం గల ఆటగాడివి

### పరిస్థితికి తగ్గట్టుగా ఆడటం ముఖ్యం.. పంత్ కు సచిన్ టెండూల్కర్ సలహాలు




క్రికెట్ ప్రపంచంలో సచిన్ టెండూల్కర్ మాటలకు ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆయన క్రికెట్‌ను లోతుగా అర్థం చేసుకున్న విధానం, ఆటగాళ్లను విశ్లేషించే నైపుణ్యం అందరికీ తెలిసిందే. అలాంటి సచిన్, భారత వికెట్ కీపర్–బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్‌పై ఆందోళన వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పంత్ ఆడే 'రిస్క్' షాట్ల గురించి సచిన్ హెచ్చరించడం, ఇది భారత క్రికెట్‌కు ఒక అప్రమత్తత సంకేతంగా చూడొచ్చు. "నేను కెప్టెన్‌ని అయితే, రిషబ్ పంత్‌కి ఇలా చెబుతాను.. నువ్వు చాలా నైపుణ్యం గల ఆటగాడివి. జట్టుకు నీ అవసరం ఉంది. కొన్నిసార్లు, నువ్వు తీసుకునే రిస్కులు అనవసరం అనిపిస్తుంది. మ్యాచ్‌ను గెలిపించే షాట్లు ఆడాలి, కానీ వికెట్ పారేసుకునే షాట్లు కాదు. నీ సహజమైన ఆటను ఆడాలి, కానీ పరిస్థితికి తగ్గట్టుగా ఆడటం ముఖ్యం." అంటూ తేల్చేశాడు. రిషబ్ పంత్, తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రసిద్ధి. అసాధారణమైన షాట్లు ఆడగల సామర్థ్యం అతనికి ఉంది. అయితే, కొన్నిసార్లు అతను మ్యాచ్ పరిస్థితిని విస్మరించి, ప్రమాదకరమైన షాట్లు ఆడుతూ తన వికెట్‌ను పారేసుకుంటాడు. ఇది జట్టుపై ఒత్తిడి పెంచడమే కాకుండా, కీలక సమయాల్లో జట్టును నిస్సహాయ స్థితిలో పడేస్తుంది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో, పిచ్‌పై బంతి కదులుతున్నప్పుడు లేదా కొత్త బంతితో బౌలర్లు ప్రమాదకరంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా పంత్ స్కూప్ షాట్లు ఆడటానికి ప్రయత్నిస్తాడు. ఇది చాలాసార్లు వికెట్ కోల్పోవడానికి దారితీస్తుంది. కొన్నిసార్లు మంచి భాగస్వామ్యం కొనసాగుతున్నప్పుడు, లేదా కీలక సమయంలో, పంత్ బాధ్యతారహితంగా కనిపించే షాట్లు ఆడతాడు, అవి సులువుగా అవుట్‌గా మారుతాయి. ఒత్తిడితో కూడుకున్న పరిస్థితుల్లో, పంత్ తన సహజమైన దూకుడును అదుపు చేసుకోలేక, తొందరపడి వికెట్ కోల్పోయే సందర్భాలు చాలా ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఒత్తిడిని తట్టుకుని, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన అనుభవం ఉంది. మ్యాచ్‌ను గెలిపించడానికి, జట్టుకు స్థిరత్వాన్ని అందించడానికి ఒక బ్యాట్స్‌మెన్‌కు ఉండాల్సిన లక్షణాలను ఆయన చక్కగా అర్థం చేసుకున్నారు. పంత్ గురించి సచిన్ చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక సూచన కాదు, అది ఒక హెచ్చరిక. పంత్ వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు ప్రయోజనం ముఖ్యం అని సచిన్ నొక్కి చెప్పారు. ఒక బ్యాట్స్‌మెన్‌గా, ముఖ్యంగా కీలక స్థానంలో ఆడే పంత్ వంటి ఆటగాడు మరింత బాధ్యతాయుతంగా ఆడాలని సూచించారు. సచిన్ వ్యాఖ్యలు, పంత్‌కు తన ఆటలో మెరుగుదల చేసుకోవడానికి ఒక మార్గదర్శకంగా ఉపయోగపడతాయి. రిషబ్ పంత్ ఒక అద్భుతమైన ప్రతిభావంతుడు. అతను ఒక మ్యాచ్ విన్నర్. అయితే, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజం నుంచి వచ్చిన ఈ హెచ్చరికను పంత్ సీరియస్‌గా తీసుకోవాలి. తన 'రిస్కీ' బ్యాటింగ్‌ను తగ్గించుకుని, పరిస్థితులకు అనుగుణంగా ఆడటం నేర్చుకుంటే, అతను భారత క్రికెట్‌కు ఒక ఆస్తిగా మారతాడు. లేకపోతే, అతని అద్భుతమైన ప్రతిభ కొన్నిసార్లు జట్టుకు నష్టం కలిగించవచ్చు. కెప్టెన్, కోచ్‌లతో పాటు పంత్ కూడా తన ఆటను విశ్లేషించుకొని, మరింత పరిణతితో కూడిన బ్యాటింగ్‌ను ప్రదర్శించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

**ధోనీ రికార్డు పై కన్నేసిన పంత్..!!**

ఇంగ్లాండ్‌లో రిషబ్ పంత్ ఒక ప్రత్యేకమైన రికార్డును నెలకొల్పే అవకాశం ఉంది. ఒకవేళ అది జరిగితే, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును పంత్ అధిగమిస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో రిషబ్ పంత్‌కు 267 పరుగులు చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా, జట్టులో కీలక స్థానంలో ఉన్నాడు. అయితే, పంత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఒకవేళ అతనికి 289 పరుగులు చేసే అవకాశం వస్తే, అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. భారత క్రికెట్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం పంత్‌కు చాలా ముఖ్యం. అయితే, గత కొన్ని మ్యాచ్‌లలో అతను ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో జట్టు యాజమాన్యం అతనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది కాబట్టి, రిషబ్ పంత్ ఈ విజయాలు సాధించే అవకాశం ఉంది. ఈసారి భారత జట్టులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు. అందువల్ల, రిషబ్ పంత్ అదనపు బాధ్యతను తీసుకోవాల్సి వస్తోంది. అతను నిలబడి జట్టు స్కోరును పెంచాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రిషబ్ పంత్ బాధ్యతాయుతంగా ఆడతాడా లేదా అనే అంచనా అభిమానుల్లో ఉంది. ఈ సందర్భంగా ఒక అభిమాని స్పందిస్తూ.. "భారత జట్టును ఓటమి పాలు చేయకూడదు. రిషబ్ పంత్‌కు తగిన ప్రోత్సాహం ఇవ్వండి" అని కోరాడు. మొత్తానికి రిషబ్ పంత్ రాబోయే మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాడో వేచి చూడాలి.

# 5 బంతుల్లో 4 వికెట్లు..

## తమిళనాడు ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో అద్భుతమైన ఫీట్




క్రికెట్ అంటేనే అనూహ్య మలుపులు, ఉత్కంఠభరితమైన క్షణాలు. అలాంటి ఒక అద్భుత ఘట్టం తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో చోటు చేసుకుంది. సేలం వేదికగా జరిగిన ఒక మ్యాచ్‌లో సూర్య ఆనంద్ అనే యువ బౌలర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో తన జట్టుకు అసాధారణ విజయాన్ని అందించాడు. చివరి ఓవర్‌లో 5 బంతుల్లో ఏకంగా 4 వికెట్లు పడగొట్టి, హ్యాట్రిక్ సాధించి, నెల్లై రాయల్ కింగ్స్‌ను నివ్వెరపరిచాడు. సీచెమ్ మదురై పాంథర్స్ వర్సెస్ నెల్లై రాయల్ కింగ్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. మదురై పాంథర్స్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లై రాయల్ కింగ్స్ విజయం దిశగా సాగుతోంది. చివరి రెండు ఓవర్లలో వారికి కేవలం 11 పరుగులు మాత్రమే అవసరం కాగా, చేతిలో 4 వికెట్లు ఉన్నాయి. నెల్లై విజయం దాదాపు ఖాయం అనిపించింది. అయితే, 19వ ఓవర్‌ను వేయడానికి సూర్య ఆనంద్ వచ్చాడు. అప్పటి వరకు నెల్లై జట్టు క్రీజ్‌లో నిలదొక్కుకున్న సొనూ యాదవ్ (32) ను మొదటి బంతికే అవుట్ చేసి సూర్య ఆనంద్ మదురైకి ఆశలు రేపాడు. తర్వాతి బంతి డాట్ బాల్. ఆ తర్వాత జరిగిన మూడు బంతుల్లో యుధీశ్వరన్ (0), సచిన్ రాఠీ (0), ఇమ్మాన్యుయేల్ చెరియన్ (0) లను వం-ుసగా అవుట్ చేసి సూర్య ఆనంద్ హ్యాట్రిక్ నమోదు చేయడంతో పాటు మొత్తం 5 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. ఈ అనూహ్య బౌలింగ్‌తో నెల్లై రాయల్ కింగ్స్ 18.5 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా, సీచెమ్ మదురై పాంథర్స్ 10 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. సూర్య ఆనంద్ ఈ అద్భుతమైన ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్నాడు. అతని ఈ ప్రదర్శన కేవలం బౌలర్లు కూడా మ్యాచ్‌లను గెలిపించగలరని నిరూపించింది. ఈ విజయంతో మదురై పాంథర్స్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది .క్రికెట్ అభిమానులకు ఈ మ్యాచ్ ఒక చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది. సూర్య ఆనంద్ అద్భుతమైన బౌలింగ్ చివరి క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చివేసింది. ఈ ప్రదర్శన తమిళనాడు ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిపోతుంది. సూర్య ఆనంద్ లాంటి యువ ప్రతిభావంతులకు ఈ లీగ్ ఒక అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది.




# 8 ఏళ్ల తర్వాత టెస్ట్‌లు ఆడుతున్న కరుణ్ నాయర్

కరుణ్ నాయర్... భారత క్రికెట్‌లో ఈ మధ్య బాగా వినిపించిన పేరు. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ఎంపికైనప్పటి నుంచి కూడా కరుణ్‌పై అందరూ దృష్టి పెట్టారు. ఇప్పుడు ఫైనల్ 11లో కూడా చోటు దక్కించుకోవడంతో అతని ఆటపై ఆసక్తి ఏర్పడింది. ఎందుకంటే అతను దాదాపు 8 ఏళ్ల తర్వాత టెస్ట్‌లు ఆడుతున్నాడు. ఒకవిధంగా చెప్పాలంటే ఇది రీ డెబ్యూ లాంటిది. డొమెస్టిక్ క్రికెట్‌లో కరుణ్ చూపించిన ఫామ్, ఇంగ్లాండ్‌లోని ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో చేసిన డబుల్ సెంచరీ టీమిండియా ఫైనల్ 11లో చోటు దక్కేలా చేసింది. వీటితోపాటు టీమ్‌లోని సీనియర్‌లు లేకపోవడంతో కూడా అతన్ని ఎంపిక ఈజీ అయ్యింది. కరుణ్ నాయర్ 2016లో టెస్ట్‌లకు అరంగేట్రం చేశాడు. అతని కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన క్షణం ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్‌లో 303 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను భారత్‌కు రెండవ ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్‌గా చరిత్ర సృష్టించాడు. కానీ, ఈ ఇన్నింగ్స్‌తో అతను టీమ్‌లో స్థిరంగా స్థానం సంపాదించుకోలేకపోయాడు. 2017లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచే అతని చివరి టెస్ట్‌గా మారింది. ఇన్నాళ్లకు ఇప్పుడు మరోసారి ఇంగ్లండ్‌తో టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడీ 33 ఏళ్ల ప్లేయర్. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్ కరుణ్ నాయర్ కెరీర్‌కు చాలా కీలకం. మంచి కమ్‌బ్యాక్ అవుతుందని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే అతన్ని ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దించుతున్నారు. అతనిపై ఉన్న అంచనాలను మరింత పెంచేసేలా ప్రాక్టీస్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం మొదటి టెస్టులో ప్లేయింగ్ లెవ్‌లో స్థానంభించేలా చేసింది. కరుణ్ నాయర్‌కు టీమ్‌లో కెఎల్ రాహుల్‌తో మంచిస్నేహం ఉంది. ఇద్దరు 11 సంవత్సరాల వయస్సు నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు. ఇద్దరూ 33 ఏళ్ల వయసులో ఉన్నారు. ఈ సిరీస్‌కు ముందు కెఎల్ రాహుల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "మేము ఇద్దరం చాలా కాలం భారత్‌కు కలిసి ఆడాలని కోరుకుంటున్నాం. కరూన్ డొమెస్టిక్ క్రికెట్‌లో ఫార్మ్‌తో టీమ్‌లోకి వచ్చాడు. ఎలాగైనా టీమ్‌లోకి తిరిగి రావాలనే తపనతో రాణించాడు. అనుకున్నది సాధించాడని అని చెప్పాడు.

కరుణ్ నాయర్‌కు ప్రాక్టీస్ మ్యాచ్‌లో గాయమవడంతో మొదటి మ్యాచ్‌కు అందులో ఉంటాడోలేడో అని అనుకున్నారు కానీ చివరకు ప్లేయింగ్ 11లో స్థానం సంపాదించుకున్నాడు. కరుణ్ నాయర్ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో బంతి రిబ్స్‌కు తగిలింది. దీంతో బాధతో విలవిలలాడిపోయాడు. కానీ కాసేపటికే మళ్లీ బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ ఘటన తన ఫిట్నెస్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపలేదు. కరుణ్‌తో బ్యాటింగ్ కోచ్ ప్రత్యేకంగా మాట్లాడి స్టాన్స్, టెక్నిక్‌లో మార్పులు గురించి సూచనలు చేశాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్ కొంత మెరుగైనట్టు కనిపించింది. మాజీ భారత బ్యాట్స్మన్ ముహమ్మద్ కైఫ్ కరుణ్ నాయర్ పునరాగమనాన్ని సపోర్ట్ చేశాడు. "కరూన్ నాయర్ ద్రవిడ్, లక్ష్మణ్, పుజారా వంటి బ్యాట్స్‌మెన్ స్థాయిలో ఆడగలడు. అతను రంజీలో పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇంగ్లాండ్‌లో టెస్ట్‌లు ఆడేటప్పుడు ఈ టైప్ బ్యాట్స్మన్‌కు ఎంతో అవసరం" అని కైఫ్ అభిప్రాయపడ్డారు.

'ఇంగ్లాండ్‌లో టెస్ట్‌లు ఆడేటప్పుడు, బ్యాట్స్మన్ ఒక్కరోజు పూర్తిగా బ్యాటింగ్ చేయగలిగితే టీమ్‌కు మంచిది. కరుణ్ నాయర్‌లో ఈ సామర్థ్యం ఉంది. అతను గ్రౌండ్ షాట్స్‌తో పరుగులు సాధించగలడు. ఇంగ్లాండ్‌లోని పిచ్‌లు సీమ్, స్వింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కరుణ్ నాయర్ టైప్ బ్యాట్స్మన్‌కు ఎంతో అవసరం" అని కైఫ్ అభిప్రాయపడ్డారు.

# నల్లటి బ్యాండ్లతో బరిలోకి దిగిన టీమిండియా క్రికెటర్లు

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రారంభమైన మొదటి టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్, భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి మ్యాచ్ లీడ్స్‌లోని చారిత్రాత్మక హెడింగ్లీ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో యంగ్ ప్లేయర్ సుదర్శన్ తన టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టగా, మరో సీనియర్ ప్లేయర్ కరుణ్ నాయర్ కూడా 8 సంవత్సరాల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో, రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి చేతి బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్‌లు ధరించారు. జాతీయ గీతానికి ముందు రెండు జట్లు రెండు నిమిషాల మౌనం పాటించాయి. జూన్ 12న, అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం %నా×%171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 270 మందికి పైగా మరణించారు. జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ప్రయాణీకులలో 169 మంది భారతీయులు, బ్రిటన్, పోర్చుగల్ మరియు కెనడా పౌరులు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 270 మందికి పైగా ఈ ఘోర ప్రమాదంలో మరణించారు. దీనికి సంతాప సూచకంగానే ఇరు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్లు ధరించి మైదానంలోకి దిగారు.



## ప్రగ్య దెబ్బకు నీలి సముద్రం షేకైంది

నీలి నీలి సముద్రం.. నీలి రంగు బికినీ అందాలు.. ఈ కాంబినేషన్ ని ఆస్వాధించని యూత్ ఉంటుందా? ఇప్పుడు ప్రగ్య జైశ్వాల్ అలాంటి ఒక అందమైన కాంబినేషన్ తో బోయ్స్ హృదయాలను కొల్లగొడుతోంది. బాలీలో తన స్నేహితురాళ్లు లక్ష్మీ మంచు, రకుల్ ప్రీత్ లతో కలిసి రచ్చరచ్చ చేస్తోంది ప్రగ్య. తాజాగా ప్రగ్య జైశ్వాల్ సోలో బికినీ షూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. కంచె బ్యూటీ బ్లూ బికినీ ట్రీట్ గురించి వర్ణించడంలో యూత్ బిజీగా ఉన్నారు. సహజంగానే ఫిట్ నెస్ ఫ్రీక్ అయిన ప్రగ్య టోన్డ్ బాడీని హత్తుకుపోయిన టూపీస్ వస్త్రాలలో హాలి గా కనిపిస్తోంది. బికినీ షూట్ లో ఎక్కడా చిరునవ్వు చెరగదు.. కొంటెగా కవ్వించే ఆ కళ్లకు బ్లాక్ గాగుల్స్ మరో హైలైట్. డార్క్ నేవీ బ్లూ సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతుంటే, దాని మీదుగా ఉన్న నెట్ పై ప్రగ్య స్టైలిస్తూ కెమెరాలకు ఫోజులిచ్చింది. ప్రగ్య టోన్డ్ బికినీ లుక్ యూత్ హృదయాల్లో మత్తు చల్లుతోంది. ఇది సెలబ్రిటీ ఫోటోషూట్ స్పాట్.. సముద్రం మీదుగా క్యాటమరాన్ పై రిలాక్స్ డ్ గా ప్రగ్య ఫోజులిస్తుంటే, కెమెరాలో ఫ్లాష్‌లు మెరుస్తున్నాయి.. ప్రశాంతమైన సముద్రం.. విశాలమైన ఆకాశం ఈ ఫోటోషూట్ ప్రత్యేకతను మరింత ఉత్కంఠభరితంగా మార్చాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. ప్రగ్య ప్రస్తుతం అఖండ 2, టైసన్ నాయుడు అనే రెండు భారీ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండూ తన కెరీర్ కి చాలా కీలకమైనవి. నటిగా నిరూపించుకుంటే, కెరీర్ స్పీడ్ ని పెంచుతాయని నమ్ముతోంది.

## ఫాలోవర్స్ లేక సినిమాల్లోంచి తీసేసారు: శివాత్మిక రాజశేఖర్

సీనియర్ హీరో రాజశేఖర్- జీవిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ సినీరంగంలోనే ఉన్నారు. కథానాయికలుగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పెద్దమ్మాయి శివానీ ఇప్పటికే తెలుగు, తమిళ చిత్రసీమల్లో నటిస్తోంది. మరోవైపు చిన్న కుమార్తె శివాత్మిక తెలుగులో మూడు సినిమాలు, తమిళంలో రెండు సినిమాల్లో నటించేసింది. అయినా ఇప్పటికీ స్టార్ గా అవకాశాలు అందుకునేందుకు ఇబ్బంది పడుతున్నానని నిజాయితీగా అంగీకరించింది. అయితే తనకు అవకాశాలివ్వాలంటే మేనేజర్లు ఇన్ స్టాగ్రమ్ లో ఫాలోవర్స్ ని పెంచుకోమని సలహా ఇచ్చారట. ఈ రోజుల్లో నటిగా అవకాశాలు రావాలంటే ఇన్ స్టా ఫాలోవర్స్ కావాలని అన్నారని, అసలు నటనకు దీనితో సంబంధం ఏమిటి? అని కూడా శివాత్మిక ఆవేదన చెందింది. తనకు ఫాలోవర్స్ లేక సినిమాల్లోంచి తప్పించారని, ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ఉన్న వారికి అవకాశాలిస్తున్నారని కూడా శివాత్మిక తాజా వీడియో చాట్ లో వెల్లడించింది. ఒక నటిగా రాణించాలంటే నటన రావాలి.. ఆ పాత్రకు సూటవ్వాలి. అంతేకానీ ఇన్ స్టాగ్రమ్ లో ఫాలోవర్స్ పెంచుకోవాలని చెబుతారా? అంటూ డిజిటల్ యుగంలో మారిన సన్నివేశం గురించి, కొత్త ఇబ్బందుల గురించి మాట్లాడింది. నేను నటిని.. కంటెంట్ క్రియేటర్ ని కాను అని కూడా శివాత్మిక అన్నారు. శివాత్మిక 2019లో దొరసాని అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ హీరో. ఓ మోస్తరుగా ఆడింది ఈ చిత్రం. తర్వాత పంచతంత్రం, రంగ మార్తాండ చిత్రాల్లో నటించింది. తమిళంలోను ఓ రెండు సినిమాలు చేసింది. కానీ ఇటీవల ఆశించిన అవకాశాలేవీ రాలేదు. సోషల్ మీడియాల్లో ఫాలోవర్స్ ని పెంచుకోవాలనే డిజిటల్ సూత్రాన్ని అనుసరించడాన్ని కొంత ఇబ్బందిగా ఫీలవుతోంది శివాత్మిక.



## 8 వసంతాలు.. కొత్త ప్రయత్నం



అగ్ర నిర్మాణ సంస్థలు అప్పుడప్పుడూ కొత్తతరంతో... పరిమిత వ్యయంతో కూడిన సినిమాలు కూడా నిర్మిస్తుంటాయి. అలా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి వచ్చిన చిత్రమే... '8 వసంతాలు'. పలువురు కొత్తతరం నటులు కలిసి నటించిన ఈ చిత్రం శుక్రవారం పరేక్షకుల ముందుకు వచ్చింద. ఓ ప్రేమజంట జీవితంలోని 8 వసంతాల కథ ఇది. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. ఊటీలో ఉంటూ తన టీనేజ్‌లోనే ఓ పుస్తకం రాస్తుంది. దాంతో ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్సులోనూ ఆమె ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వం-ుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకారం చెబుతాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా? ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది? వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు? శుద్ధి ఎనిమిది వసంతాల ప్రేమ ప్రయాణంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నది చిత్ర కథ. 8 వసంతాలు కవితాత్మకంగా సాగే ఓ ప్రేమకథ ఇది. తెరపైన కనిపించే ప్రతి ఫ్రేమ్... ప్రతి సంభాషణ భావుకతని నింపుకొని ఉంటాయి. విజువల్స్ వరకూ కట్టిపడేసినా... ఒక దశ దాటిన తర్వాత సంభాషణలే కృత్రిమంగా అనిపిస్తాయి. అవి సినిమాపై ఏమాత్రం ప్రభావం చూపించకపోగా, పాత్రలతో పనిగట్టుకొని పలికించినట్టుగా అనిపిస్తాయి. భావుకత గురించి ఎక్కువగా ఆలోచించిన దర్శకుడు... భావోద్వేగాల సంగతిని మరిచిపోయాడు. దాంతో కథ హృదయాల్ని తాకదు. కథనం నెమ్మదిస్తుంది. కొంతలో కొంత ప్రథమార్థం ఈ సినిమాకి బలం. వరుణ్, శుద్ధి కలవడం, ఆ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిని పెంచుతాయి. అందంగా కనిపించిన హను రెడ్డి, అనంత మధ్య కెమిస్ట్రీ, హెషామ్ సంగీతం సినిమాని ఆకర్షణీయంగా మార్చేశాయి. అయితే విరామం తర్వాత సినిమా పూర్తిగా గాడి తప్పినట్లు అనిపించింది. ద్వితీయార్థంలోని ప్రేమకథలో ఏమాత్రం బలం లేకపోగా, చాలా సన్నివేశాలు మెలో డ్రామాని తలపిస్తాయి. సంజయ్ రాసిన రాణిమాలిని అనే వేశ్య కథని చదివి, అతనితో ప్రేమలో పడటం కానీ, ఆ ప్రేమని త్యాగం చేయాలనుకోవడం కానీ ఏమాత్రం సహజంగా అనిపించదు. ప్రథమార్థంలో శుద్ధి పాత్ర ఎంత బలంగా, ఎంత హుందాగా కనిపిస్తుందో... చివరికి వచ్చేసరికి ఆ పాత్ర తాలూకు ప్రభావం తగ్గిపోతుంది. అనంతిక సనిల్‌కుమార్ అందం, ఆమె నటన ఈ సినిమాకి ప్రత్యేకం. ఆమె స్క్రీన్ ప్రజెన్స్ ప్రేక్షకుల్ని కళ్లు తిప్పుకోనీయకుండా చేస్తుంది. హావభావాలు అద్భుతం అనిపిస్తాయి. లవర్‌బాయ్‌గా కనిపించిన హను రెడ్డి ప్రేమకథలకి తగ్గ హీరో అనిపిస్తాడు. అతని స్క్రీన్ ప్రజెన్స్ కూడా చాలా బాగుంది. భావోద్వేగాలతోనూ మెప్పిస్తాడు. మరో నటుడు రవి దుగ్గిరాల తన పాత్రకు న్యాయం చేశాడు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ముఖ్యంగా విశ్వనాథ్ రెడ్డి కెమెరా పనితనం అద్భుతం అనిపిస్తుంది. ఊటీ, కశ్మీర్ అందాల్ని ఆయన తన కెమెరాతో చూపించిన తీరు మణిరత్నం సినిమాల్ని గుర్తు చేస్తుంది. హెషామ్ సంగీతం మరో హైలైట్. దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కవితాత్మక స్పర్శతో కథని చెప్పాలనుకోవడం మెచ్చుకోదగ్గ ప్రయత్నమే.

## నాని హిట్-3 సినిమాకు చిక్కులు

### కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత



నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి చాలువలతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**నేటి సాక్షి, :** జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఈ సందర్భంగా, మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి తనను కూడా భాగస్వామి చేసినందుకు జిన్నారం గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు అమ్మవారి కృపా కటాక్షం అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి అన్నారు. గుడి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## రహదారిపై ప్రమాదకరంగా మారిన డివైడర్ రేకులు



**నేటి సాక్షి నారాయణపేట జూన్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి అయిన రాయచూర్ నుండి హైదరాబాద్ కి వెళ్లే రహదారిలో మరికల్ ఎస్బిహెచ్ బ్యాంకు ముందు ఉన్న డివైడర్ రేకులు రోడ్డుపై ప్రమాదకరంగా మారాయని వాహనదారులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్లే డివైడర్ల రేకులు చెల్లాచెదారకరంగా మారి ప్రమాదకరంగా మారుతున్నాయని వాహనాదారులు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న డివైడర్లను సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## కేశువులు రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

:ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా.వి.ఎం థామస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) వెదురుకుప్పం :** కర్ణాటక రాష్ట్రం లో హస్కోట వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వెదురుకుప్పం మండలం ఆళ్ళమడుగు గ్రామనికి చెందిన కె.కేశువులు రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి యం థామస్ పరామర్శించారు అనంతరం ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ నుంచి 5 లక్షల రూపాయలు హార్దిక సహాయం అందించారు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులు త్వరలో మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు లోకనాథ్ రెడ్డి ,మోహన్ మురళి,సుధాకర్ రెడ్డి సుధాకర్, దామోదర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్ రెడ్డి ,మహేష్, చిన్నంరెడ్డి విజయసింహారెడ్డి ,నాగరాజు రెడ్డి ,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల క్రైం ( సల్ల మహేష్ ) :** విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి అని అదేవిధంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఎస్పి ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిద విబాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించ బడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంద అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహద పడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్, శ్రీధర్,సుధాకర్, కరుణాకర్, రవి,సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించండి

- **పంటపొలాలను, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోండి..**
- **అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఇటీవల కాలంలో.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో.. గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.. వారి ప్రాణాలకు భద్రత కరువైంది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో అడవులకు సమీపంలో ఉన్న పంట పొలాల పై గజరాజులు విరుచకపడుతూ. బీభత్సం సృష్టిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.శుక్రవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ఏనుగుల రాకను అడ్డుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా.., ఏదో మార్గాన అడవుల నుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా.. గజరాజులు తమ ఉనికిని చాటుతూ రైతన్నలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొందరు రైతులైతే ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూ..,వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ఆవేధన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి



అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

- **రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
- **ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**

**నేటి సాక్షి-మంచిర్యాల:** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని, ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపాతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ... రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ...**

జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్, జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కో- కన్వీనర్లు వెంకట స్వామి

**మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య), ఉపాధ్యక్షుడుగా వెంకటస్వామి (ప్రజాపాలన), కార్యదర్శిగా గడ్డం సత్యంగౌడ్ (నేటిధాత్రి), సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్, నరేందర్, సుమన్, రవి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్, ఇప్ప సురేష్, సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారి గా సబ్బని భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్, ఎస్. మల్లేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నికైనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# అందిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించండి

### నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నియోజకవర్గ పరిధిలో అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ నగరంలోని ప్రజల నుండి వచ్చిన ఫారం 6, 7,8 వంటి దరఖాస్తులను బి.ఎస్.ఓ.లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను ఇంకా నియమించలేదని, త్వరగా నియమించుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించామని,



వాటి వివరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పార్టీల ప్రతినిధులు ఇచ్చిన గడువు లోపు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
21 జూన్ 2025



# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
- మద్దూర్ పోలీస్ స్టేషన్ ను అస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 20 :**నారాయణ పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మద్దూర్ పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, ఎక్కువ ఏలాంటి కేసులు వస్తున్నాయని, రిసెప్షన్ స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయినా వెంటనే రిసిప్ట్, FIR కాపీ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ప్రజలు తీసుకువచ్చే ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరూ కృషి చేయాలని, సిబ్బంది ఏ డ్యూటీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సిబంది అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్, 5%0% అమలు, హెచ్ ఆర్ ఎం ఎస్ జనరల్ డైరీ రికార్డులు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, PDS రైస్, మత్తు పదార్థాల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ, సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రాష్ట్రంలో తొలి సారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తి పై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన వరంగల్ మట్టేవాడ ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల 52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మరో మారు నెల 26 వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడం తో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై మరో కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# దాతల సహకారం అభినందనీయం-జిల్లా కలెక్టర్ సత్య శారద

### పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హాట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి అవసరమయ్యే ఎక్స్ రే, ఈ సీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి 13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలైన చత్తీస్గడ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సి ఎస్ ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ ఎన్ సి యు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎం ఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన తోట వీరస్వామి, కే పోచయ్య, ఎం రమేష్, ఎం సుధాకర్, పి రమేష్ లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# పార్టీ కోసం నిజాయితీ గా కష్టపడే వాడు కార్యకర్త

**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) జూన్ 20 :** బెల్లం చుట్టూ ఈగలు వాలినట్టు అధికారంలో ఉన్నన్ని రోజులు నాయకులు ఉంటారు. ఒక్కసారి అధికారం పోగానే పార్టీ మారిపోతారు లేదా మళ్ళీ అధికారం వచ్చే వరకు సైలెంట్ గా ఉంటారు.. కార్యకర్త అలా కాదు..పార్టీ అధికారం లో ఉన్నా లేకున్నా తమ నాయకుని కోసం, తమ పార్టీ కోసం కష్ట పడుతూనే ఉంటారు.తమ దగ్గర డబ్బులు లేకున్నా అప్పు చేసి మరీ పార్టీ కార్యక్రమాలు చేసే కార్యకర్తలు వాళ్ళు లక్షల్లో ఉన్నారు. అలాంటి కార్యకర్తలను వాడుకునే నాయకులే తప్ప పట్టించుకునే రాజకీయ నాయకులు ఎంతమంది..? అందరికి అధికారం కావాలి.కానీ ఆ అధికారం పొందటానికి కష్టపడే వారు ఎంతమంది..? తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం మరియు పార్టీ పై అభిమానం తో పని చేద్దామని మేము నిర్ణయం తీసుకున్నాక నాయకులం అని చెప్పుకొని తిరిగే కొందరి దగ్గరికి వెళ్లి మా ఛానల్ కోసం సహాయం చేయమని అడిగాము.. ఈ రోజు చేస్తాం.. రేపు చేస్తాం.. అనుకుంటూ తిప్పారు తప్ప ఎవ్వరు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. ఆఫీస్ రెంట్లు, సాలరీలు ఇవ్వటానికి కష్టం గా ఉన్నా కూడా గత సంవత్సర కాలంగా 24/7 పని చేస్తూనే ఉన్నాం.. పార్టీ అధికారం లోకి వచ్చే వరకు పని చేస్తూనే ఉంటాం.మాకేం బాధ లేదు. అయినా మేము ఎవరినో నమ్మి రాలేదు.. కేవలం మా దమ్మును మాత్రమే నమ్మతున్నాం.ఈ రోజు కాకపోతే రేపు అయినా మేము అనుకున్న లక్ష్యాన్ని సాధించితీరుతాం. నిజమైన కార్యకర్తలు లీడర్లు కోరుకుంటున్నారు

# నూతన పద్మశాలి కార్యవర్గం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో నూతన పద్మశాలి కార్యవర్గం ఏకగ్రీవం గా ఏర్పాటు చేశారు ఎన్నిక సంఘం అధ్యక్షులు గా కొక్కుల సత్తయ్య తండ్రి. కిష్టయ్య ఉపాధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్ గాజంగి చంద్రయ్య వీరబత్తిని సుకుమార్ కొక్కుల భీమయ్య క్యాషియర్ కొక్కుల బుచ్చయ్య ఎన్నుకోవడం జరిగింది నూతన కార్యవర్గం మాట్లాడుతూ నూతన ఏకగ్రీవంగా సహకరించిన పద్మశాలి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# ముగిసిన భూభారతి అవగాహన కార్యక్రమం




**నేటి సాక్షి, కొడిమ్యాల 20.జూన్. శుక్రవారం :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని 24 గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పాస్ బుక్కు పట్టదారులకు హక్కు సమస్యలపై రైతులు ఎన్నో రోజుల నుండి భూ సమస్యలపై ఇబ్బందులు పడుతు రోజు వ్యవసాయ పనులు వదులుకొని ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన భూ సమస్యలు మాత్రం తీరలేదు కానీ ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం పెట్టి వాళ్ల సమస్యలు తీర్చేందుకు కొడిమ్యాల రైతుల నుండి155 దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలన చేసి స్వీకరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మండలోజు కిరణ్ కుమార్, ఆర్ ఐ. కరుణాకర్. రెవెన్యూ సిబ్బంది. వివిధ పార్టీల మండల నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులుగా గుడిపాటి కోటయ్య



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 20 :** మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరుప్పగూడెం ప్రధానోపాధ్యాయులుగా గుడిపాటి కోటయ్య కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డిఈఓ బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం తోటి ఉపాధ్యాయుల తో కలిసి కృషి చేస్తానని, విద్యార్థుల అభివృద్ధిని నిరంతరం ఉపాధ్యాయులు కాంక్షిస్తారని ఉపాధ్యాయులందరి సహకారంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్యను ఉపాధ్యాయ బృందం యడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...


శనివారం
21 జూన్ 2025

# మెరుగైన వైద్య సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఎంజీఎం దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసీసీయు, పిడియాట్రిక్స్, జనరల్, ఓ పి, పేషేంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది, తదితర విభాగాలను పరిశీలించారు. దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో, విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్ర స్థాయిలో కలియతిరిగి ఆసుపత్రి, పరిసరాలు, పారిశుద్ధ్యం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం పట్ల తెలుసుకున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్ ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని , సిబ్బంది దు-రుసుగా వ్యవహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొనగా కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు వైద్యులు సిబ్బందికి ఐడి కార్డులు ఉండాలన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విషయంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యత వహించాలని, జూనియర్ డాక్టర్లతో పాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంజిఎం పర్యవేక్షకులు కిశోర్, డి ఎం హెచ్ ఓ, ఎంపిడిసిల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత,ఆర్ ఎం ఓలు,వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుప్పం ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందన



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గంలో అప్పు కట్టలేదని ఒక మహిళని తన కన్న కొడుకు ఎదుటే చెట్టుకు కట్టేసి దాడి చేసిన సంఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఓ దినపత్రికలో ప్రచురించిన వార్తను అనుసరించి కేసు సుమోటోగా నమోదు చేశామని ఇదే ఘటనపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి ఇచ్చిన ఫిర్యాదును కూడా ఈ కేసుతో కలిపి పరిగణలోకి తీసుకున్నామని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనను మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.జి.పిని పూర్తి నివేదికను రెండు వారాలలోగా సమర్పించాలంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇలాంటి అమానుష చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కమిషన్ హితవు పలికింది.

# జిల్లాలో సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)సిహెచ్ మహేందర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డు దారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్,జులై,ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల 1 నుండి ప్రారంభించడం జరిగింది. జిల్లాలోని 222 రేషన్ షాపుల ద్వారా ఈనెల 19 నాటికి కేవలం 19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను లబ్ధి దారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్నారు. దీనికిగాను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రేషన్ కార్డు దారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్దిదారులకు 100 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తాం

## తాసిల్దార్ వెంకటరమణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం :** రెవెన్యూ శాఖ ఆశయాలకు అనుగుణంగా , అదేవిధంగా సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ సిబ్బంది పనిచేస్తామని తాసిల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర ఎనలేనిది అన్నారు. భూముల రికార్డుల నిర్వహణ హద్దులు నిర్ణయం వంటి ఎన్నో సేవలు ప్రజలకు అందించి వివాదాలు లేకుండా చేయటంలో రెవెన్యూ ఉద్యోగస్తులు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి అమృత, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఆర్టీసీ బస్సును నడిపిచాలి


## పేట పిడిఎస్ యూ డిమాండ్




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 20 :** నారాయణపేట జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలని. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ డిపో ఎస్సై అలివేలు మేడమ్ గారికి పిడి ఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకులు కార్తీక్,తార, నవీన్, హేమలత తో పాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సత్తా లేదు

## కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుంది- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.




**నేటి సాక్షి,నల్లబెల్లి, జూన్ 20:** టిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్ పై ప్రజలల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. గ్రామాలలో పరిపాలనను గాలికి వదిలేసినా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే సత్తా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి బయపడుతుంది. నేను తెచ్చిన నిధులతోనే కాంట్రాక్టు పనులు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే. గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల గడు-స్తున్న ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు కూడా తీసుకురాలేదు సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపి వేస్తున్నాడు. రామప్ప రంగయ్య చెరువు ప్రాజెక్ట్ తో మండలాన్ని సస్యశ్యామలం చేసిన కన్నారావుపేట గ్రామంలో రాష్ట్రస్థాయి సంస్థ ఆర్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ తీసుకువస్తే ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు ముఖ్యమంత్రితో సఖ్యత లేదు మంత్రులతో సమన్వయం లేదు నియోజకవర్గ అభివృద్ధి పైన సోయి అసలు లేదు నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు,బీటీ రోడ్లను మంజూరు చేసాను. నల్లబెల్లి నా సొంత గ్రామం,మండలాన్ని అత్యధిక నీధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండలంలో అత్యధిక స్థానాలలో గెలుస్తుంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి పని చేయాలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీల పైన నిలదీయాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదు. ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నల్లబెల్లి మండలం ముందు వరుసలో నిలిచింది. గెలిచిన ఎమ్మెల్యేకు నల్లబెల్లి మండల, గ్రామాల ,తండాల అభివృద్ధి పైన విజన్ లేదు నియోజకవర్గంలోని తండాలకు మంజూరైన బీటీ రోడ్లను, సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను, సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినా. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ,రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపీటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటు న్నారని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వి నియోగంతో యువత వినాశనకరంగా మారుతుందని, యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్చిన్నమై కుటుంబాలలో ఆనంద కరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయమన్నారు. ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌర సమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26 న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వి నియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని, అందుకు గాను సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాధక ద్రవ్యాల దుర్వి నియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు అనగా 20.06.2025 మొదలుకొని 26.06.2025 కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించటం జరిగినది. అందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ, హెూప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపు దిద్దుకుంటోంది

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపు దిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా పరిశోధనలపై దృష్టి సారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కె ఎం సి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శనివారం
21 జూన్ 2025


# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలి.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార మరియు మానిటరింగ్ కమిటీ) సమావేశంలో పాల్గొన్న దిశా కో చైర్మన్ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై చర్చ జరిగింది.

**ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...**

కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం నిధులను వినియోగించుకోవాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాత్ రూమ్ ల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. డాక్టర్ కోర్సు చేసిన వారిని ఆసరాగా చేసుకొని కొందరు వైద్య వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఎప్పుడైన వైద్యం వికటించి ఎవరి ప్రాణాల మీదికైనా వస్తే చూసుకుందాంలే అన్నట్లుగా కాకుండా ఎప్పటి కప్పుడు ప్రైవేటు ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించాలని వైద్య అధికారులకు ఎంపీ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. నార్మల్ డెలివరీలు జరిగేలా గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌ను గ్రామ స్థాయిలోనే నిర్వహించాలన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారి పట్ల ఉన్న వివక్షను పోగొట్టేందుకు, వారు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు వారికి సాయం అందించాలన్నారు. గుర్తింపు కార్డులతో పాటు ప్రత్యేక పథకాలను అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు. అందుకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి సాగుతో పాటు ఇతర ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను గుర్తించి అరెస్ట్ చేయాలి-బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్**




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈయన నేడు స్థానిక బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ, మల్లారపు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితులకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళితులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారు అని,18-6-2025 తేదీ అనగా బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని, గతంలో కూడా కె. వి పల్లి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును కొంతమంది దండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయని భారతదేశంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధికి నోచుకోక వివక్షత గురవుతున్న సందర్భంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తన బిడ్డల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బహుజనుల కోసం భారత రాజ్యాంగాన్ని రాయడంతోనే ఈరోజు ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ, సౌభ్రాతత్వం, సమానత్వంతో రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నారని, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలు, మహిళలు నేడు సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి మరియు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి పదవుల్లో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమేనని కాబట్టి ప్రభుత్వ అధికారులు నల్లగుట్ట క్రాస్ లో ఆరాధ్య దైవం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంస మైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయి లో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించి చలో కె. వి. పల్లి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, గుండ్లూరు రవీంద్ర, ముల్లంగి గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కు టెలివిజన్ బహూకరించిన లయన్స్ క్లబ్

**పాఠశాల కు టెలివిజన్ బహూకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల**



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** మహిళా లయన్స్ క్లబ్ అయిన కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్లబ్ అధ్యక్షురాలు లయన్ పోతని శ్రీ లత స్వయంగా పాఠశాలకు వచ్చి ఆండ్రాయిడ్ టెలివిజన్ ను శుక్రవారం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు అయిన లయన్ పోతని శ్రీ లత మాట్లాడుతూ ఇలాంటి శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని, వీటిలో చదువులతో పాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలతో బాటు దైవ భక్తి మరియు దేశ భక్తి కూడా నేర్పిస్తారని మన దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఎంతో ముందుంటారని పేర్కొనడం జరిగింది. అలాగే ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ లయన్ అనంతుల శివ ప్రసాద్ మాట్లాడుతూ సదాచారం తో కూడిన విలువలు కూడిన విద్యను అందిస్తూ శిశు మందిరాలు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ దేశ అభివృద్ధిలో భాగం చేస్తున్నారని కొనియాడారు. అలాగే రెండవ ఉప జిల్లా గవర్నర్ గా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎంతో మంది ఉన్నత విద్యావంతులను, దేశ భక్తులను తయారు చేస్తున్న ఇలాంటి పాఠశాలకు మా వంతు బాధ్యతగా భవిష్యత్లో కూడా అండగా ఉంటామని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, ప్రస్తుత పాఠశాల సలహా సమితి సహా సంయోజకులు ప్రస్తుత లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ అయిన పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఆడెపు కమల, మాజీ జోన్ చైర్మన్ అల్లాడి శోభ మరియు జిల్లా నాయకులు మరో పూర్వ విద్యార్థి లయన్ అల్లాడి ప్రవీణ్ ,మాజీ రీజనల్ చైర్మన్ ఆడెపు మధు, కాబోయే రీజినల్ చైర్మన్, పూర్వ విద్యార్థి లయన్ గుంటుక సురేష్ బాబు,మహిళా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి రమ్య, లయన్ కుందారపు ప్రేమలత పాల్గొన్నారు పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ తరపున ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఇలాంటి పాఠశాల అభివృద్ధిలో కూడా క్లబ్ తరపున సేవలు అందిస్తున్నందుకు అందరికీ పాఠశాల ప్రబంధ కారిణి మరియు సమితి పక్షాన ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు చెక్కు పంపిణీ




**నేటి సాక్షి,వేమనపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవారి సొంత ఇంటి కళను సాకారం చేస్తూ... కల్లంపల్లికి చెందిన కుడిమేత జోగయ్యకు మొదటి విడత బెస్మెంట్ బిల్లు రూ.లక్ష చెక్కును మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్, ఎంపీడీఓ కుమారస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి ఏఈ డేవిడ్ భాస్కర్ లతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లు గాలి మధు, తోకల రాంచందర్, దందేర మహేష్ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ నాయకులు కురుమన్నకు ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 20 :** ఆర్ఎస్ఎస్ నారాయణపేట జిల్లా నాయకులు, పెద్దలు కుర్మన్న గారి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం వారి నివాసానికి ఫౌండేషన్ సభ్యులతో కలిసి వెళ్లి పూలమాలలతో ఘనంగా శాలువతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణపేట జిల్లా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా భీష్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు




**నేటి సాక్షి,వేమనపల్లి :** భూ భారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో అన్ని గ్రామాల్లో ముగిసాయని మండల తహసీల్దార్ సంధ్యారాణి,డిప్యూటీ తహసీల్దార్ సాయి కృష్ణ అన్నారు.శుక్రవారం మండలంలోని కల్లంపల్లి,ముక్కుడిగూడెం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.ఇప్పటివరకు అన్ని గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో మొత్తం 305 దరఖాస్తులు వచ్చాయన్నారు.మండల కేంద్రంలో పరిష్కారమయ్యే వాటిని పరిష్కరించి ఇక్కడ పరిష్కారం కానీ వాటిని జిల్లా కేంద్రానికి పంపిస్తామని అన్నారు. వీరితో రెవిన్యూ అధికారులు ,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం

**ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 20 :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ అన్నారు. నేడు కాగజ్ నగర్ పట్టణంలోని వార్డు నంబర్ 05,14,15,29,27 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ దండే విఠల్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదల సొంతంటి కల సాకారం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని.ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని అని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం అని దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మున్సిపల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రైతు భరోసా నిధులపై..హర్షం

**టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**



**నేటి సాక్షి - కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయంగా 70 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులందరి ఖాతాల్లో నిధులను జమ చేయడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్ లో తొలకరి ప్రారంభమై వ్యవసాయ పనులు ముమ్మరమైన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు వర్షాకాలం పంట ఖరీఫ్ సీజన్ కింద పెట్టుబడి సాయం కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా ఆర్థిక సహాయం పథకం కింద సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేయడంతో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైందని శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ఖాతాల్లో ఒక్క సీజన్ కు ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతోందనీ,ఈ నిధులను విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు.

# రక్తదాన శిబిరం విజయవంతం



**నేటి సాక్షి:** ఎస్ పి ఎం వ్యవస్థాపకుడు శ్రీ హరి శంకర్ సింఘానియా 92వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం సిర్పూర్ పేపర్ మిల్స్ లో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఆసిఫాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ మరియు మంచిర్యాల్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో, ఎస్ పి ఎం ఉద్యోగులచే 101 యూనిట్ల రక్తం దానం చేయబడింది.ఈ కార్యక్రమాన్ని HR, IR, అడ్మినిస్ట్రేషన్ మరియు CSR విభాగాలు విజయవంతంగా సమన్వయం చేశాయి. అన్ని శాఖాధిపతులు మరియు సిబ్బంది యొక్క సక్రియ మద్దతుతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్న అందరు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఇది వ్యవస్థాపకుని సేవా వారసత్వానికి తగిన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్ గిరి ( జిఎం హెచ్ ఆర్ ఐ ), గిరీష్ రాయ్ ( జి ఎం ఇన్స్ట్రుమెంటేషన్), సురేంద్ర నర[illegible]డే, వి.ఎన్ ఠాకూర్, లక్ష్మణ్ చౌదరి, ఉమేష్ చంద్ర మిశ్రా, భాస్కర్ పంత్, ఎల్ సందీప్ కుమార్, కిరణ్ కుమార్ తివారీ, అమూల్య కుమార్ ప్రధాన్ లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన..

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య..**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య గారు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం రాష్ట్ర రాజకీయాలలో నడిగడ్డ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులని అందించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ నిధులను అధికంగా మంజూరు చేయాలని మంత్రిగారిని సరితమ్మ కోరారు

# మౌలిక వసతులు కల్పించాలి..

**సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండుబానేస్**



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలాన్ పూర్ శుక్రవారం సిపిఐ గ్రామ కమిటీనీ ఎన్నికున్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ మాట్లాడుతూ బాలాన్ పూర్ గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలనీ డిమాండ్ చేశారు.సైడ్ డ్రైనేజీ,కూడికతీత,రోడ్డు సౌకర్యం వీధి లైట్లు,మురికి నీరు, పిచ్చి మొక్కల చదును చేయుట వృద్ధాప్య పెన్షన్ ఇందిరమ్మ ఇల్లు పాఠశాల అంగన్వాడి భవనం ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికున్నారు. కార్యదర్శిగా రాలి మల్లేష్,కౌన్సిల్ సభ్యులుగా మడే శ్రీలత,రాలి లక్ష్మి, తుంగెడ మధునక్క,అగ్గి కమల, మడే రామక్క, గంగమ్మ, మడే చిన్న గంగమ్మ, దూలం భీమయ్య, మడే లక్ష్మణ్, మడే శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల వికసిత్ భారత్ మండల సంకల్ప సభ

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడక వినయ్ గౌడ్



**నేటి సాక్షి, నల్లబెల్లి, జూన్ 20 :** భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా ఈరోజు నల్లబెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ.భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా - పరిపాలన, సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. కేంద్రంలో మోడీ గారి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి. భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ , మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి ,మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జులై 9 న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్ పర్తి లోని శుభమస్తు గార్డెన్స్ లో బొంకూరి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్ కోడ్లు తీసుకు వచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పని దినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయించు కునేందుకు యాజ మాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయి-ంవేటీకరణ ఆపి వేయాలని, మున్సిపల్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పని చేయాలనే ఉత్తర్వులు ఉప సంహరించుకోవాలని డిమాండు చేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధి హామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించడంతో పాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు బరుపట్ల మహేష్, పుల్ల అశోక్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు హసన్ పర్తి మండల నాయకులు సందేల బిక్షపతి, సంఘాల రాజు, సంఘాల సందీప్, మహిళా నాయకులు దేవమ్మ, సునీత, రజిత, మమత పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు- ఎంఈఓ మహతి లక్ష్మీ




**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బెజ్జంకిలో ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మహతి లక్ష్మీ హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, విద్యార్థుల గుణాత్మక విద్యకు తల్లిదండ్రులు సహకరించాలని ,ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వడ్ల కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపు దిద్దుకుంటుందని, బడి ఈడు పిల్లలం దరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, వారానికి మూడు గుడ్లు, రాగిజావ, కంప్యూటర్ పరిజ్ఞానం, లైబ్రరీ సదుపాయం, అహ్లాదకరమైన వాతావరణం, అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయుల చే విద్యా బోధన అందించ బడుతుంది, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారోజు శంకర చారి, ఐ శ్రీవిద్య, సిహెచ్ మంజుల, అంగన్వాడీ టీచర్లు కనకలక్ష్మీ, జయ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారి కృషి అభినందనీయం

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 20 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కొత్త హాస్పిటల్ షిఫ్టింగ్ వల్ల ప్రజలకు ఇలా మెరుగైన వైద్యం అందడంలో గౌరవ మన ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి గారి కృషి అభినందనీయం పేట కాంగ్రెస్ పార్టీ మహమ్మద్ సలీం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు ఇదే పరిస్థితి వస్తే పాత ఏరియా ఆసుపత్రి లో సరైన సౌకర్యాలు లేక నిండు గర్భిణీని తప్పనిసరిగా డాక్టర్లు మహబూబ్ నగర్ కు రిఫర్ చేసేవారు.గత పాలకుల అనాలోచిత నిర్ణయంతో ప్రజలకు కాస్త వైద్య సదుపాయాలు అందడంలో కొంచెం దూర భారమైన, అదునాతన వసతులతో కట్టిన ఆసుపత్రిని,కోట్ల రూపాయలు ప్రజాధనంను వృధా కాకూడదు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశ్యంతో మన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి గారు చర్యలు తీసుకోవడంతో ఇలా పేద ప్రజల స్థానికంగానే మెరుగైన వసతులతో వైద్యాసేవలు అందుకుంటున్నారు.కానీ ఇవేవి పట్టించుకో కుండా మాకు రాజకీయాలు కావాలి అధికార పార్టీ పై ఆరోపణలు చేయాలి. అనేది బిజెపి,బి. ఆర్.ఎస్. పార్టీ లు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ ప్రజలు వీరిని పట్టించుకోవడం లేదు. మొన్న బీజేపీ చేసిన దొంగ దీక్షల సందర్భంగా చేసిన ర్యాలీలో పట్టుమని 150 మంది కూడా లేరు ఈ విషయాలను మన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి మన గౌరవ ఎమ్మెల్యే గారు వైద్య సేవలు అందించేందుకు చేస్తున్న కృషి ని ఈ ప్రాంత ప్రజలకు వివరించాలని కోరుతున్నాను .ఎండి సలీం కు ఘన సన్మానం మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో సెలవులతో ఘన సన్మాన



కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మానవ అక్రమ రవాణా నిర్వహించే వారిపై కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్



**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 20 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మానవ అక్రమ రవాణా కేసులో 10 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎనిమిది మంది ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపినారు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో వాదిగొంది గ్రామం, ఆసిఫాబాద్ మండలానికి చెందిన యువతి మిస్సింగ్‌గా ఉన్నట్లు ఒక వారం క్రితం వచ్చిన పిటిషన్‌పై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం, తనను మోసగించి, తక్కువ కులానికి చెందిన వ్యక్తిగా చూపిస్తూ, తనని అమ్మి వేసిన ఎవరు రారు అని భావించి, తనని రూ.1,30,000కు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు అమ్మేసినట్లు తెలిపింది. వారు ఆమెను బలవంతంగా తప్పుదారిలో నెట్టినట్లు ఆమె తెలిపింది. ఈ నేపథ్యంలో, మరో బాధిత యువతి ముందుకొచ్చి, తనను కూడా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వేరే వ్యక్తులకు రూ.1,10,000కు అమ్మేశారని, అదే విధంగా మోసపోయానని తెలియజేసింది. ఈ రెండు ఘటనలపై వేరే వేరే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, మొత్తం 10 మంది నిందితులు ఈ కేసుల్లో ఉన్నట్లు గుర్తించగా, వారిలో 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. మిగిలిన ఇద్దరు నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనలు ఒంటరి మహిళలు, పెళ్లి కానీ వారు, భర్త చనిపోయిన వారు ఇలాంటి మహిళల పై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అక్రమ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల వివరాలు: A-1. పరికి పండ్ల విజయ లక్ష్మి, ( భర్త: వెంకటేశ్వర్లు, వయసు 50 సం., కులం బిసి పద్మశాలి, వృత్తి టైలరింగ్, నివాసం ఇందిరమ్మ కాలనీ మంచిర్యాల ) A-2. సత్యంశెట్టి సుజాత ( W/o శ్రీనివాస్,: 36 yrs, కులం: BC- మున్నూరుకపు, Occ: కూరగాయల వ్యాపారం, R/o TR గర్, ఆసిఫాబాద్.) A-3. బోయిరే పంచాపుల, W/o క్రి.శ. తుకరం, age: 43 yrs, కులం: BC-Bestha, Occ: వాటర్ ప్లాంట్ బిజినెస్, రాజంపేట, ఆసిఫాబాద్. A-4. తాడూరి ఉష, (D/o క్రి.శ. చంద్రయ్య, age 45 yrs, కులం: చాకలి, : కూలి, భేండరా గ్రామం, వాంకిడి మండలం) A-5. కామేరి హరిదాస్, s/o బాబన్న 60 కులం: నేతకానీ, పోలీస్ కానిస్టేబుల్ PC-1669), R/o H No% 6-55/121, న్యూ రాజంపేట, ఆసిఫాబాద్) A-6. దుర్గం సుధాకర్, s/o బాపు, 36 yrs,, కులం నేతకానీ, కూలీ నీల్వాయి గ్రామం, వేమనపల్లి మండలం, మంచిర్యాల జిల్లా). పై నిందితుల నుండి ఆరు మొబైల్ ఫోన్స్ 50 వేల రూపాయలు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం. A-7. బశేర్ రమేష్ గౌడ్, దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్ A-8. బశేర్ సురేఖ, దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్ A -9. సోని జగదీశ్, S/o ఓం ప్రకాష్, 26 ఎతీం%, కులంబీ OBC, Occ: లారీ డ్రైవర్, జవరా, మధ్యప్రదేశ్) ఇందులో నిన్న ఇద్దరు నిందితులను A 8 సురేఖ మరియు మొదటి కేసు లో A 4 ఘనశ్యామ్ ప్రజాపత్ లను ఆసిఫాబాద్ బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి, రిమాండ్ కి పంపడం జరిగింది. పరారీ లో ఉన్న నిందితులు : A-7. బశేర్ రమేష్ గౌడ్, దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్ మరియు A-9 సోనీ జగదీష్ ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. రెండు కేసుల్లో నిందితులుగా ఉన్నవాళ్లు: 1)హరిదాస్ (తండ్రి. బాబన్న) ఇతను ముందు కూడా పోలీసు స్టేషన్ తిర్యాని పరిధిలో ఇలాగే నేరంలో పాల్గొనడమైనది. క్రైం నం. 30/2019 గా నమోదు చేయబడి ఉంది 2)బశేర్ రమేష్ గౌడ్ 3)బశేర్ సురేఖ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, మానవఅక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ. హెచ్చరించారు.

# మండల కేంద్రంలో బిజెపి వికాసిత్ భారత్ సంకల్ప సభ

**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఏట మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన "వికసిత్ భారత్ సంకల్ప సభ"కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల సంరచన ప్రభారీ,జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికాసిత భారతదేశపు అమృతకాలపు సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి 11సంవత్సరాలు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా, బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందన్నారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమి స్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇన్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు,బిజెపి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆధ్వర్యంలో శుక్రవారం యువకులు ఎల్కరి నవీన్,ఎల్కరి శేఖర్, ఎనుముల సంతోష్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు నౌనురి రమేష్ గౌడ్, ముల్కల సత్యనారాయణ,బిజెపి నాయకులు బైరి వెంకగౌడ్,కుర్మ లస్మయ్య, కోయిల స్వామి కొత్తూరి పోచం, సీపెల్లి కిషోర్, కుబిడే అంజన్న, కొంపూరి రాజన్న,కోటారి సతీష్,చౌదరి మధునయ్య,చారి, బొర్కుటి ప్రతాప్, జిల్లపల్లి రవి, ముల్కల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- కొత్త స్పెషల్ కమిషనరుకు ఫెడరేషన్ వినతి
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులపై వెంటనే దృష్టి పెట్టాలని డిమాండ్

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తక్షణం అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, కొత్త ఆరోగ్య విధానాన్ని తీసుకురావాలని కోరింది. శుక్రవారం హైదరాబాద్లోని సమాచార్ భవన్ లో కొత్త స్పెషల్ కమిషనర్గా బాధ్యతలు తీసుకున్న ఐఏఎస్ అధికారి సిహెచ్, ప్రియాంకను ఫెడరేషన్ బృందం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించింది. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పి. రామచందర్, గుడిగ రఘు, విజయానంద్, తాటికొండ కృష్ణ, కార్యదర్శులు సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, దామోదర్, బి. రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు పి. విజయ, నాయకులు పద్మనాభరావు, కె. లలిత తదితరులు స్పెషల్ కమిషనర్తో దాదాపు గంటపాటు చర్చించారు. ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలు, వేజ్ బోర్డు అమలు, ప్రత్యేక రక్షణ చట్టం, రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకం, మీడియా అకాడమీ శిక్షణా తరగతులు, మీడియా కమిషన్ తదితర అంశాలపై కూలంకషంగా ఫెడరేషన్ అభిప్రాయాలను స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆక్రిడిటేషన్లకు నాలుగోసారి స్టిక్కర్లు వేయబోతున్నారనీ, ఇది సరికాదన్నారు. జర్నలిస్టుల విధుల నిర్వహణకు ఇది ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆరోగ్య సమస్యలతో పాత్రికేయులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారనీ, ఉద్యోగుల కోసం కొత్తగా తెచ్చే ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని చెప్పారు. మీడియా అకాడమీ జర్నలిస్టులకు ఇచ్చే శిక్షణాతరగతుల్లో వివక్ష చూపిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఎంతమాత్రం సహించరాదని కోరారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పెన్షన్ పథకాన్ని రిటైరైన జర్నలిస్టులకు తెలంగాణలో కూడా అమలుచేయాలని కోరారు. రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు పనిచేసే చోట నుంచి రవాణా సౌకర్యం కల్పించేలా ఆయా సంస్థలపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని ఫెడరేషన్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మీడియాతో పాటు జర్నలిస్టుల పరిస్థితులను అధ్యయనం చేసి పరిష్కరించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని స్పెషల్ కమిషనర్కు విజ్ఞప్తి చేశారు.



# బహుజన అభివృద్ధి కొరకై ముందడుగు

**నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులుగా పల్లె రాజన్న**

### నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పల్లె రాజన్న ని సన్మానించిన గద్వాల జిల్లా స్వేరోస్ నాయకులు

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో జై నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షులు పల్లె రాజన్న ని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. నడిగడ్డలో యువత రాజకీయం చేసి రాజకీయ నాయకులుగా ఎదుగుతూ రాజకీయంగా యువత ముందుకు రావాలని జై నడిగడ్డ యువత పాలోపితం చేస్తా అని పల్లె రాజన్న గారు అన్నారు. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో బహుజన అభివృద్ధి కొరకై వైపుగా ముందడుగు వేస్తూ మిగతా అన్ని సంఘాలను కలుపుకుంటూ ముందుకు పోవడమే జైనడిగడ్డ ముందు లక్ష్యంగా మేము భావిస్తున్నామని పల్లె రాజన్న అన్నారు. అదేవిధంగా ఈ విధంగా అన్ని కూడా అన్ని సంఘాలలో కూడా కచ్చితంగా ఐకమత్యంగా ఉండి ముందుకు సాగి బహుజన అభివృద్ధి కొరకై జోగులాంబ గద్వాల జిల్లాలలో చూపించాలన్నది మాయి సంఘాల యొక్క భావనని తెలిపారు కాబట్టి ఈ సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లాలో స్వేరోస్ ఆధ్వర్యంలో సన్మానించినటువంటి స్వేరో నాయకులకు అందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ మరియు ఉపాధ్యక్షులు రఫీ మరియు సీనియర్స్ స్వేరో నాయకులైనటువంటి జమ్మన మరియు కరుణాకర్ గారు దౌలు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నిద్రమత్తులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారులు




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూల్ చేస్తూ, పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పేద విద్యార్ధులను దోపిడీ చేస్తున్నాయి. నిన్న జరిగిన శ్రీ చైతన్య పాఠశాలలో రూ. 5,000 నుంచి 10,000 వరకు పాఠ్యపుస్తకాలను యాజమాన్యాలు విద్యార్థులకు విక్రయిస్తున్న ఇట్టి విషయము ఆధారాలతో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి వచ్చిన ఆ పాఠశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తూ.. తూ మంత్రంగా విచారణ చేసి పాఠశాల యాజమాన్యానికి సహకరించి పాఠశాల పై ఎటువంటి పనిష్మెంట్ ఇవ్వకుండా సహకరిస్తున్నారు. శ్రీ చైతన్య పాఠశాల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటికైనా నిద్ర మత్తులో ఉన్న విద్యాశాఖ అధికారులు మత్తును వీడి శ్రీ చైతన్య పాఠశాలపై తగు చర్యలు తీసుకొని విద్యార్ధుల తల్లిదండ్రులకు సహకరించాలని, అలాగే గద్వాలలో ప్రైవేట్ పాఠశాలలు దాదాపుగా 99% పాఠశాలలో ఇదేవిధంగా జరుగుతుందని అన్ని పాఠశాలలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓట్లప్పుడు ప్రజలు గుర్తుకొస్తారా!

**బీజేపీ జోగులాంబ గద్వాల మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శుక్రవారం అల్లంపూర్ పట్టణ కేంద్రంలో అల్లంపూరు మరియు పట్టణం మండల అధ్యక్షులు శరత్ బాబు, గొంగల ఈశ్వర్, ఆధ్వర్యంలో అల్లంపూర్ లో రోడ్లు వేయాలని ఒకరోజు దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి హాజరై మద్దతు తెలుపి అనంతరం మాట్లాడుతూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం సహకారంతో జాతీయ రహదారులు వెయ్యకుంటే హైదరాబాద్ వెళ్లాలంటే కనీసం 10 గంటలు పట్టేదని ముందు ప్రభుత్వం వేసిన రోడ్లే తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం కనీసం గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేయలేదని అన్నారు. జోగులాంబ జిల్లాలో కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామానికి రోడ్డు వేయలేదని అన్నారు. అదేవిదంగా 2009 భారీ వరదకు పూర్తిగా నష్టంపోయిన అలంపూర్ ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించి మౌలిక సదు-పాయాలు లేక పూర్తిగా ఇబ్బంది పెడుతున్నారు మరియు పట్టణం లో సీసీ రోడ్స్ పూర్తిగా పాడైనా ఏమాత్రం పట్టించు కోవడం లేదు జిల్లా లో ఎటుచూసిన ఇదే పరిస్థితి ఉన్నది అని అన్నారు త్వరగా ఈ కాశపురం రోడ్డు, పట్టణం సీసీ రోడ్స్, 2009 వరద సందర్భంగా ఇచ్చిన ప్లాట్స్ మౌలిక సదుపాయాలు చేయకుంటే పెద్దయత్తున ఉద్యమం చేస్తాము అని అన్నారు ఈ కార్యక్రమం లో 2023 బీజేపీ అభ్యర్థి రాజ్ గోపాల్, బీజేవైఎం రాష్ట్ర ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, ఓబీసీ రాష్ట్ర నాయకులు నాగమల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర రెడ్డి, ఇటిక్యాల మండలం అధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగ స్వామి, పట్టణం ప్రధాన కార్యదర్శి నరేష్, జగన్ మోహన్ రెడ్డి, మధురవాణి, మద్దిలేటి, ప్రతీప్ స్వామి, వినీత్, మహేష్, రమేష్ రెడ్డి, రాజశేఖర్, భాస్కర్, పరశురామ్, కృష్ణ, సత్యరెడ్డి, ప్రవీణ్, అంజి తదితరులు పాలుగోన్నారు. ..

# బాల్యవివాహాలు భవిష్యత్తుకు ఆటంకం

**బి సిడిపిఓ మమత**



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 20 :** బాల్యవివాహాలు భవిష్యత్తుకు ఆటంకమని శారీరక ఎదుగుదలకు కూడా నిలుపుదల చేస్తాయని సిడిపిఓ మమత అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం కస్తూరిబా పాఠశాలలో ఆడపిల్లల - సాధికారిత అనే అంశం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుక్రమ సమస్యలు ,బాల్యవివాహాల నివారణ మొదలగు అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు,అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, సరయిన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని,నేటి సమాజంలోఉన్న సమస్యలను వివరించి ,వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించడం జరిగింది. బాలికలకు సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, అదేవిధంగా సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఐసీపీయ స్ వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ నంబర్స్ (1098), పిల్లల పైన లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం పోక్సో యాక్ట్ గురించి,మాదక ద్రవ్యాల నివారణ పైన అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ రాధిక, కేజీబీవీ ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, నాగమణి, పద్మ, అరుణ, మహేశ్వరి, దుర్గ, శోభారాణి, విజయ నిర్మల గర్ల్స్ హై స్కూల్ టీచర్, స్రవంతి ఏఎన్ఎం భవాని ఆశా వర్కర్స్-వెంకటరమణ, రుక్మిణి, అరుణ బ్లాక్ కో ఆర్డినేటర్-కవిత అంజలి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సంక్షేమ అభివృద్ధి

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 20:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందుకు వల్ల ప్రజా సంక్షేమాన్ని కొనసాగుతుందని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి విస్తృత పర్యటన చేశారు. అనంతరం ఆమె ఇందిరమ్మ ఇండ్ల మంజూరి గావించిన లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహాలను మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. లేదని ఎవరు కూడా దిగులు కావలసిన అవసరం లేదని ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మరియు రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరైన ప్రతి ఇంటికి రూ 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇంట్లో నిర్మాణాలు పూర్తి కాగానే రెండవ విడత ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎంపీడీవో కొండన్న,, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ అధికారులు, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, మండల అధ్యక్షుడు వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, సీమ గోపాల్, నాయకులు సూర్య ప్రకాష్, రామకృష్ణారెడ్డి, పి. సత్యనారాయణ, జనార్ధన్, చెన్నయ్య, రాఘవేంద్ర, ఆంజనేయులు, రామకృష్ణ, గాజుల మహమ్మద్, విజయ్, గొల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**నేటి సాక్షి, జగిత్యాల :** జిల్లా లింగంపేట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం దగ్గు సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేర అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉ ండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో 'డ్రై-డే' పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలని అన్నారు.జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నేటి సాక్షి - ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు మాతా శిశు ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు మాతా శిశు ఆరోగ్య కేంద్రం






భవన నిర్మాణ పెండింగ్ పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యవేక్షించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలోని 50 పడకల గదులను 100 పడకల గదులుగా మార్చిన భవనం నిర్మాణ పనులను పూర్తికాని పెండింగ్ పనులపై వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మాతా శిశువు ఆరోగ్య కేంద్రం నూతన ఏర్పాటుచేసిన 50 పడగల భవన నిర్మాణ పనులను పరిశీలించారు పూర్తికాని పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు కాంపౌండ్ వాల్ విద్యుత్తు ప్లంబింగ్ లాంటివి పనులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ ఎంపీడీవో మరియు ఆర్ ఎం ఓ రామకృష్ణ రెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల పట్టింపులేని సర్కార్...!

## జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**నేటిసాక్షి, రాయికల్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కనబరుస్తుందని జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని పలు వార్డులు ఆమె బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ పాలన సంక్షేమం, అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. రాయికల్ లో సానిటేషన్ మీద కనీస పాలకులు, అధికారులు కనీస శ్రద్ధ చూపడంలేదని వాపోయారు. అప్పటి ఎంపి కవిత కృషి వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందన్నారు. పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులతో ఇంకా రెండున్నర కోట్ల రూపాయల మిగిలి ఉండడంతో ఆ మిగిలిన నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను పూర్తి చేయాలని అన్నారు. డ్రైనేజీ లేక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డెంగ్యూ , మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉ ందన్నారు. డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని సూచించారు. వీరి వెంట రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి , మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనగందుల ఉదయశ్రీ, నాయకులు మహేష్ గౌడ్, తిరుపతి, ప్రశాంత్ రావు, రామ్ చంద్ర, వినోద్, ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
21 జూన్ 2025




## యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 20 :** నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో విద్యార్థులు యోగ ఆకారంలో కూర్చోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారని ప్రాచీన భారతీయ సాంప్రదాయమైన యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరానికి యోగ డేకు ఒక థీమ్ ఉంటుంది యోగా వలన మానసిక శారీరిక శ్రేయస్సు తో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించడం దీని ఉద్దేశము అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ నిర్మల నర్సింలు పాల్గొన్నారు.

## అప్పుల భాధతో యువకుడి ఆత్మహత్య యత్నం




**నేటి సాక్షి -మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 20 :** భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన సోన్న కిరణ్ గత కొంత కాలం గా అనారోగ్యం తో బాధ పడుతుండగా. అప్పులు అధిగమించడం తో తీవ్ర మనస్థాపానికి గురై నిన్న మన్నెగూడెం తక్కళ్లపెల్లి మార్గ మధ్యలో ఉరి వేసుకొని ఆత్మ హత్య యత్నం చేయగా స్థానికులు గమనించి 108 సహాయం తో హుటా హుటిన జగిత్యాల ఏరియా ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతు చివరి శ్వాస తో పోరాడుతున్నాడు.

## శికారుల విద్యార్థులకు చేయూతనిచ్చిన ప్రసాద్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**వెదురుకుప్పం మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ షికారి కాలనీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులులకు సహృదయంతో శ్రీ లక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ (పచ్చి కాపల్లం) విద్యా సామాగ్రి ని శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు సుమారు 45 మంది విద్యార్థులకు ఒక సంవత్సరానికి సరిపడ్డ విద్యా సామాగ్రి ని 13000/- రూపాయల నిధులు తో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రీ లక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మోడీ కారణం బీజేపీ

### మండల కో కన్వీనర్ పుల్లెల రాము



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** కరీంనగర్ జిల్లా: 11. సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనపై నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గన్నేరువరం మండలకేంద్రంలో ప్రజలకు వివరించడం జరిగింది. మండల కో కన్వీనర్ పుల్లెల రాము మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎటువంటి ఎన్నికలు వచ్చిన భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచి మోడీ కి అండగా నిలవాలని కోరారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మోడీ కారణమని గత 11 సంవత్సరాల అభివృద్ధి పథకాలే కరణంగానే మన కరీంనగర్ జిల్లా అభివృధి చెందింది అని కాబట్టి, బిజెపికి అండగా నిలవాలని కోరారు. మరియు భారతదేశం ఇంత శక్తివంతంగా ఎదగడానికి గల కారణం మోడీ పాత్ర గొప్పది. ఈరోజు ప్రపంచంలో భారతదేశం శక్తివంతమైన దేశంగా అవతరించింది అంటే దీనికి ముఖ్య కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాబట్టి వారికి మనం మద్దతుగా ఉండాలన్నారు. ఈకార్యక్రమం లో గన్నేరువరం మండల కో కన్వీనర్ పుల్లెల రాము, సీనియర్ నాయకులు కుర్ర హరీష్ ముదిరాజ్ యూత్ నాయకులు, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.